

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 20-7-2025 పేజీలు: 22


## ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు.. పాల్గొన్న కలెక్టర్



విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టారు. అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. జూలై మాసంలోని మూడో శనివారం థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొద్దిద్దాం అనే నినాదంలో భాగంగా పనికిరాని పాత వస్తువులను, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. కార్యాలయాల ఆవరణల్లోని పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లారు. దోమలు వ్యాప్తి చెందకుండా, (తరువాయి 2వ పేజీలో)

## రూ.31.03 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం





విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదింపబడ్డాయని నగర్ మేయర్, స్థాయి సంఘం చైర్పర్సన్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అందరూ స్థాయి సంఘం సభ్యులతో కలిసి స్థాయి సంఘం సమావేశం (తరువాయి 2వ పేజీలో)



# ఆపరేటర్సదే హవా

- జనన, మరణ ధృవీకరణ పత్రాల దరఖాస్తుదారులకు చుక్కలు
- నెలల తరబడి తిప్పుతున్న ఆపరేటర్లు
- అత్యవసరమైన వారి నుంచి రూ.10 నుంచి రూ.20 వేలు వసూలు
- జోన్-5లో రూ.50 వేలు డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన ఆపరేటర్
- మూడు నెలలుగా కొత్త వారిని నియమించని అధికారులు
- దీంతో ఆ జోన్‌లో నిలిచిపోయిన ధృవీకరణ పత్రాలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ ఒక ప్రహసనంగా మారింది. ఈ సర్టిఫికేట్ల మంజూరు విషయంలో దరఖాస్తుదారులకు ఆపరేటర్లు చుక్కలు చూపిస్తున్నారు. వాస్తవానికి మూడు రోజుల్లో ఇవ్వాల్సిన పత్రాలకు నెలల తరబడి తిప్పుతున్నారు. అత్యవసరంగా కావాలంటే మాత్రం రూ.10 నుంచి రూ.20 వేలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని జోన్లలో పరిస్థితి మరింత అధ్వానంగా మారిపోయింది. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడంతో అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆడింది ఆటగా సాగిపోతోంది. సాధారణంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు మూడు రోజుల్లో ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్పత్రిలో బిడ్డ పుట్టిన వెంటనే హాస్పిటల్ సిబ్బంది ఆ విషయాన్ని స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆఫీస్‌కు తెలియజేస్తారు. వారు వివరాలు సేకరించి మూడు రోజుల్లో సర్టిఫికేట్లను వారికి కుటుంబ సభ్యులకు అందజేయాల్సి ఉంటుంది. అలాగే డెత్ సర్టిఫికేట్ కూడా మూడు, నాలుగు రోజుల్లో ఇవ్వాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు.

### అస్తవ్యస్తంగా సచివాలయాల్లో పరిస్థితి

కొన్నేళ్ల క్రితం జీవీఎంసీలో ఉన్న సౌకర్యం కేంద్రం ద్వారా ఈ జనన, మరణ ధృవీకరణ పత్రాలను మంజూరు చేశారు. ప్రతి ఒక్క సమాచారం డేటాబేస్‌లో ఉండడంతో వారి ఐడీ నెంబర్ ఎంటర్ చేసి ఎన్ని కాపీ కావాలన్నా వెంటనే పొందే వెసలుబాటు ఉండేది. కొత్త సర్టిఫికేట్లకు మూడు రోజులు సమయం పట్టేది. ధవీకరణపత్రాల్లో ఎదైనా మార్పులు చేర్పులు (తరువాయి 2వ పేజీలో)



# టాస్క్‌ఫోర్స్ దూకుడు

- వరుసగా ఆకస్మిక తనిఖీలు
- పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పంజా
- రెండు రోజులుగా కొనసాగుతున్న స్పా సెంట్రలపై దాడులు
- బెంబేలెత్తుతున్న వ్యాపారులు
- తాజాగా మెడికల్ షాపులపై సోదాలు
- పలు రకాల మత్తు ట్యాబ్లెట్ల స్వాధీనం
- టాస్క్‌ఫోర్స్ పనితీరు పై సీపీ హర్షం

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



విశాఖలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దూకుడు పెంచారు.సిపి ఆదేశాలతో నేరస్తులపై ఉక్కు పాదం మోపుతున్నారు. స్థానిక పోలీసులు చేయలేని పనులను సవాల్ గా స్వీకరించి టాస్క్ ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తూ నిందితులను పట్టుకొని వారికి అరదండాలు వేస్తున్నారు. టాస్క్ ఫోర్స్ సిఐ ఆధ్వర్యంలో ఎస్సై నగరంలోని మత్తు మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. (తరువాయి 2వ పేజీలో)



## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ పీలా

7వ పేజీలో

## విశాఖలో ఐటీసీ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం



2వ పేజీలో



## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం

ఐటీడీఏ పీవో

8వ పేజీలో

(మొదటి పేజీ తరువాయి)

## టాస్క్ ఫోర్స్ దూకుడు..!




జగదాంబ జంక్షన్ వద్ద అయ్యప్ప మెడికల్ షాప్ పై దాడి చేసి సోదాలు కొనసాగించారు. ఈ తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మత్తు ఇంజక్షన్లు అలాగే మొత్తం టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా సిపి ఆదేశాల మేరకు పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేరస్తులపై ఉక్కు పాదం మోపారు. అది ఈ కేసు అయినప్పటికీ కూడా స్థానిక పోలీసుల కంటే ముందే నిందితులను అదుపులోకి తీసుకుంటున్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా కేసులో కానీ అలాగే గంజాయి అక్రమ నిలవ చేసిన కేసులో కానీ అదే విధంగా మాదక ద్రవ్యాల విక్రయం కేసులో కానీ పలు చోరీ కేసులకు సంబంధించి నేరస్తులను పట్టుకోవడంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ముందంజలో ఉన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసులో ఉన్న నేరస్తులను కూడా అదుపులోకి తీసుకొని అరదండాలు వేయిస్తున్నారు. స్థానిక పోలీసుల కంటే టాస్క్ ఫోర్స్ పోలీసులే చాలా ఫాస్ట్ గా పని చేస్తున్నారు. ఏ స్టేషన్ పరిధిలో అయినా ఏదైనా ఘటన జరిగితే ముందుగా అక్కడికి చేరుకునేది టాస్క్ పోలీసులు పోలీసులు కావడం గమనార్హం. అయితే వీరికి నేరుగా సిపితో కాంటాక్ట్ ఉండడం వల్ల కేసుల పరిష్కార విషయంలో మరింత చొరవ చూపించడానికి అవకాశం కలుగుతుంది. అయితే ఇప్పటివరకు టాస్క్ ఫోర్స్ పై పెద్దగా ఆరోపణలు కానీ విమర్శలు కానీ వచ్చినట్లు దాఖలాలు లేవు. అయితే ఇటీవల టాస్క్ పోలీసులు కూడా లీకుల గోల తప్పడం లేదు.

టాస్క్ కోర్సులో పనిచేస్తున్న కొంత సిబ్బంది తాము ఎవరిని ఆకస్మిక సోదాలు చేయాలని నిర్ణయించారో వారికే నేరుగా ముందస్తు సమాచారాన్ని అందజేస్తూ సదరు నేరస్తులు తప్పించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు.

టాస్క్ ఫోర్స్ లో లీకులు వల్ల కొంతమంది నేరస్తులు తప్పించుకునే అవకాశం కలుగుతుంది. లీకుల రాయుళ్లపై సిపి కూడా దృష్టి సారించినట్లు తెలుస్తుంది. అంతర్గత విచారణ అనంతరం సదరు సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి సిపి సిద్ధమవుతున్నట్లు సమాచారం. లీకులు చేస్తున్న సిబ్బంది ఎవరో ఇప్పటికే గుర్తించినట్లు బోగట్ట. స్థానిక పోలీసుల కంటే సక్రమంగా విధులు నిర్వహిస్తున్న టాస్క్ కోర్సులో అవినీతి జలగలు ఉండడంతో సిపి సీరియస్ అవుతున్నారు. అటువంటి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిస్తున్నారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు కొందరు నిష్పక్షపాతంగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి గుర్తింపును తీసుకువస్తున్నారు. అటువంటి సిబ్బందిని సిపి అభినందిస్తున్నారు.

### టాస్క్ ఫోర్స్‌లో లీక్‌లు షరా మాములే..!

అదే సమయంలో లీకుల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి కూడా సిపి సంసిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది!!ముందస్తు సమాచారం దాడుల కు ముందే వెళ్తున్నట్లు నిఘా వర్గాలు ద్వారా సీపీ కి తెలిసినట్లు భోగట్టా.. వీరి పై నేడో రేపో బదిలీ మార్పులు చేస్తున్నట్లు సమాచారం!

## బంగారు కుటుంబాల దత్తత సమీక్ష సమావేశం

**బొబ్బిలి, జూలై 19, మేజర్ న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో పూల్ బాగ్ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన పీ4 పునః పరిశీలన వార్డు సభకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పునః పరిశీలన కార్యక్రమంలో అతి పేద వారిని బంగారు కుటుంబాలుగా వారికి సహాయం చేయడం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారిని మార్గదర్శులుగా చేసి పి4 లొ భాగంగా మార్గదర్శక రిజిస్ట్రేషన్ అవ్వాలి అంటే తప్పనిసరిగా వారు ఓటిపి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మార్గదర్శి అంటే కేవలం నగదు మాత్రమే బంగారు కుటుంబాలకు సహాయం చేయాల్సిన అవసరం లేదు. స్కిల్ కూడా సహాయం చేయవచ్చు. అందులో ఉన్న పై విషయాల్లో సహాయం చేయాలనుకునే వారు కూడా మార్గదర్శకాలుగా రిజిస్ట్రేషన్ అవ్వచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ ఓ, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు



(మొదటి పేజీ తరువాయి)

## రూ.31.03 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 60 ప్రధాన అజెండా అంశాలతో పాటు 33 టేబుల్ అజెండా అంశాలతో కలిపి మొత్తం 93 అంశాలను పొందుపరచడం జరిగిందని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగం నకు సంబంధించి ఆశీలు వసూలు, అద్దెలు పొడిగింపు తదితర అంశాలను, ప్రజా ఆరోగ్య విభాగమునకు పలు అంశాలను సభ్యులు చర్చించడం జరిగినవని, అలాగే ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం కు సంబంధించి సుమారు రూ. 31.03 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం సభ్యులు ఆమోదించార ని చైర్ పర్సన్ , విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి నరేష్ కుమార్, డిసి(ఆర్) ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు ఇప్పి నాయుడు, కె.శివ ప్రసాద్, ఎమ్.మల్లయ్య నాయుడు, బి.ఆర్.ఎస్.శేషాద్రి, బి.హేమావతి, కార్యదర్శి బి.వి రమణ, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, కె.శ్రీనివాసరావు, కృష్ణారావు, సంపత్ కుమార్, కార్యనిర్వహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజనీర్లు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఏ ఎమ్ ఓ హెచ్ లు, పలువురు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేటర్స్‌దే హవా

చేయాల్సి వచ్చినా కేవలం నెల రోజుల్లోనే పూర్తి చేసి అందించేవారు. ఈ సేవలకు గాను గతంలో ఈ సౌకర్యం కేంద్రానికి క్రిసిల్, స్కాక్‌హోం వంటి ప్రతిష్టాత్మక అవార్డులు సైతం దక్కాయి. కానీ ఇపుడు అన్ని సచివాలయాల ద్వారానే అందిస్తున్నారు. ఈ సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే.. నెలల తరబడి ఆపరేటర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు, మూడు నెలలకు గాని సర్టిఫికేట్లను ఇవ్వడం లేదు. వాస్తవానికి పత్రాలు సిద్ధమైన దరఖాస్తుదారులు డబ్బులు ఇవ్వని పక్షంలో వాటిని అందించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### చక్రం తిప్పుతున్న అవుట్‌సోర్సింగ్ ఆపరేటర్లు

జనన, మరణ ధృవీకరణ పత్రాల మంజూరు విషయంలో జీవీఎంసీలో అవుట్‌సోర్సింగ్ ఆపరేటర్లు చక్రం తిప్పుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. వీరు ఏళ్ల తరబడి ఒకే స్థానంలో విధులు నిర్వర్తిస్తుండడంతో స్థానిక నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. దీంతో వీరిని బదిలీ చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ఫలితంగా వీరు ఆయా జోన్లలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దరఖాస్తుదారులకు చుక్కలు చూపిస్తున్నారు. సర్టిఫికేట్‌కు మామూళు ముట్టజెప్పనిదే వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఏదో ఒక వంక పెట్టి తిప్పుతున్నారు. ప్రస్తుతం కొన్ని రకాల ఉద్యోగాలకు బర్త్ సర్టిఫికేట్ అవసరముంటోంది. ఇటువంటి వారు దరఖాస్తు చేసుకుంటే ఆపరేటర్ల పంట పండినట్లే. అత్యవసరంగా ఆ సర్టిఫికేట్‌ను సంబంధిత సంస్థకు అందజేయాల్సి వస్తుండడంతో ఆపరేటర్లు అడిగినంత డబ్బు ముట్టజెప్పుకుంటున్నారు. ఇలా ఒక్కో సర్టిఫికేట్‌కు రూ.10 నుంచి రూ.20 వేలు సంపాధిస్తున్నార్న ఆరోపణలు ఉన్నాయి. మూడు నెలల క్రితమే ఒక డెత్ సర్టిఫికేట్‌కు జోన్-5 కార్యాలయంలో ఒక ఆపరేటర్ రూ.50 వేలు డిమాండ్ చేశాడు. డబ్బులు ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ స్థానంలో మరో కొత్త ఆపరేటర్‌ను నియమించలేదు. ఫలితంగా మూడు నెలలుగా జోన్-5 పరిధిలో జనన, మరణ ధృవీకరణ పత్రాల మంజూరు నిలిచిపోయింది. దీంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ఆపరేటర్‌ను వెంటనే నియమించాలని కోరుతున్నారు.

### సంబంధంలేని వ్యక్తి ఇంచార్జ్ ఎస్‌ఓ?

జీవీఎంసీలో ధృవీకరణ పత్రాలకు సంబంధించిన విభాగానికి ఒక స్టాటస్టిక్ ఆఫీసర్ ఉంటారు. ఈయన గత మూడు నెలలుగా సెలవులో ఉన్నారు. వాస్తవానికి ఇతని స్థానంలో సీనియర్ డీఎస్‌ఓకి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం జీవీఎంసీలో నాలుగు జోన్లకు ఒక డిప్యూటీ స్టాటస్టిక్ ఆఫీసర్ చొప్పున ఇద్దరు ఉన్నారు. వీరిలో ఒకరికి ఇంచార్జ్ ఎస్‌ఓ బాధ్యతలు అప్పగించాలి. కానీ ఉన్నతాధికారులు విచిత్రంగా బయాలజిస్ట్ సాంబమూర్తికి ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చారు. ఇపుడిదే ఆ విభాగంలో చర్చనీయాంశమవుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, విభాగాధిపతిగా సంబంధం లేని అధికారి నియామకంతో సర్టిఫికేట్ల జారీ ప్రక్రియ అధ్వానంగా మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి దరఖాస్తుదారులకు సత్వరమే సర్టిఫికేట్లు మంజూరయ్యేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు.. పాల్గొన్న కలెక్టర్

అపరిశుభ్ర వాతావరణం లేకుండా మందులను పిచికారీ చేశారు. తుప్పు పట్టిన ఇనుప వస్తువులను తొలగించారు. పేరుకుపోయిన ప్లాస్టిక్ వస్తువులను ఒకచోట వేసి నిప్పింటించారు. పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టారు. అధికారులు, సిబ్బంది ఒకచోట చేరి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుదామని పేర్కొంటూ సామూహిక ప్రతిజ్ఞలు చేశారు. కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎండాడ ఆర్.ఆర్.ఆర్. సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదామని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే కళా

**చీపురుపల్లి జూలై 19 మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. గరివిడి మండల కేంద్రమైన కొండపాలెం గ్రామ పంచాయతీ లో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కొండపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎం ఎన్ ఆర్ జి ఎస్ నిధుల కింద రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం, అదే గ్రామంలో సుమారు రూ.88 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా గ్రామ ప్రజలకు పాలన, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో మెరుగైన సేవలు లభించనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల అవసరాలపై స్పందించి, వాటిని తీర్చడమే ప్రభుత్వానికి ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు సారేపాక సురేష్, బలరాం, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పట్టణంలోని పలు వీధుల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే రావివలస సర్పంచ్ పనస జానకిరామ్ మణికంఠ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సనపతి శంకర్, చిలుకూరి శేఖర్, పైల త్రినాథ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విశాఖలో ఐటీసీ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం



**విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్:** విశాఖ జిల్లా ఆనందపురం మండలం గండిగుండం - రామవరం రోడ్డులో ఉన్న ఐటిసి స్టాక్ కంపెనీలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో మొదలైన మంటలు అతి వేగంగా కంపెనీ మొత్తం వ్యాపించి, సుమారు రూ.100 కోట్ల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా విజయ నగరం అనకాపల్లి,విశాఖ పట్నం జిల్లాల నుండి వచ్చిన ఎనిమిది అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేయడానికి ముమ్మరంగా శ్రమించాయి మంటలు తీవ్రం గా వ్యాపించడంతో సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయి ఈ ఆపరేషన్‌లో రీజనల్ డైరెక్టర్ నిరంజన్ రెడ్డి,డీఎఫ్ రేణుక,ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, రమేష్ చక్రవర్తి,శంకర్,రవి తదితర సబ్బవరం ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు స్థానిక పోలీసు అధికారులు సీఐ వాసునాయుడు,ఎస్ఐ సంతోష్ సహా సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యల్లో పాల్గొన్నారు ఈ కంపెనీలో ఉప్పు,గోధుమలు,చాక్లెట్లు, సిగరెట్లు,అగరబత్తీలు వంటి నిత్యావసర వస్తువులను నిల్వ ఉంచి ఒడిశా మరియు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుండగా,మంటలు వాట న్నింటినీ నాశనం చేసినట్లు తెలిసింది ఈ కంపెనీని కలకత్తాకు చెందిన బాబీ ఘోష్ సహా మరికొంతమంది నిర్వహిస్తున్నట్లు సమాచారం.




## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పైలా శ్రీనివాసరావు



**పరవాడ, జూలై 19, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటారన్న ఆ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి నిరూపించారు. పెందుర్తి నియోజకవర్గం లో ముఖ్య నాయకులుగా ఉంటూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పైల శ్రీనివాసరావును పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మరియు అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిశీలికునుగా నియమించారు. మహిళా శ్రీనివాసరావు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పైలా అప్పలనాయుడు కుమారుడు. చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల ఆసక్తితో ఉంటూ పరవాడ ఎంపీటీసీ 1 2 లను గెలుచుకుని భార్య వెంకట పద్మ లక్ష్మి ఎంపీపీ కాగా శ్రీనివాసరావు ఎంపీటీసీ టూ గా కొనసాగుతూ పరవాడ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. తనకు వైసీపీలో సమచిత స్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మహిళా శ్రీనివాసరావు అన్నారు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీని పెందుర్తి నియోజకవర్గంలో మరింత బలపరిచే విధంగా పనిచేస్తానని అన్నారు.

# స్వచ్ఛత అందరి బాధ్యతగా భావించాలి

- సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తతగా ఉండాలి
- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు
- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల పూర్తిగా నిషేధం
- ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలి
- మాకవరపాలెం పర్యటనలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన

: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.




**నర్సీపట్నం, జూలై 19 మేజర్‌న్యూస్:** ప్రతి పౌరుడు పరిశుభ్రతను జీవితంలో భాగంగా భావించి దాని కోసం చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజలందరికీ అవగాహన కల్పించి ప్లాస్టిక్ నిరోధించాలని తెలిపారు. మాకవరపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమం స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి మండల ప్రాథమిక పాఠశాల వరకు విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది తదితరులతో కలిసి స్వచ్ఛత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర మిషన్ విజయవంతం కావాలంటే గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇంట్లోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రభుత్వం నియమించిన క్లాప్ మిత్ర లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని చెప్పారు. పరిశుభ్రత ఉండే చోటే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. "ప్లాస్టిక్ లేని గ్రామాల వైపు పయనించాలి. ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులు, నార సంచులు వినియోగించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్, ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనంలో పాల్గొని, వారికి ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణ, జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ఉపాధి హామీ వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనిలలో మౌలికవసతుల కల్పనకు పెద్దపీట: చైర్మన్ అజయ్ కుమార్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 19, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో 84వ వార్డు శిరసపల్లి, కొండ కొప్పాక గ్రామాలలో మరియు సత్యనారాయణపురం గ్రామాలలో టిడ్కో కాలనిలలో సందర్శన సందర్భంగా టిడ్కో కాలనీలలో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు అని చైర్మన్ అజయ్ కుమార్ అన్నారు.టిడ్కో గృహలను అమ్ముకుంటున్న వారిపై విచారణ చేసి గృహలను వెనక్కి తీసుకుంటాం అని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో లబ్ధిదారుల జాబితాలో మార్పులపై విచారణ చెప్పడతాం అని అంటూ రాష్ట్ర టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి అజేయ్ కుమార్. టిడ్కో కాలనిలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి అజేయ్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం అనకాపల్లి నియోజకవర్గంలో 84వ వార్డు శిరసపల్లి, కొండ కొప్పాక గ్రామాలలో మరియు సత్యనారాయణపురం గ్రామాలలో టిడ్కో కాలనిలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో పాటు,అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహల కాంట్రాక్టులకు 13వేల కోట్ల రూపాయిల బకాయిలను పెట్టారని, అప్పుడు జగన్ మోహన్ రెడ్డి చేసిన పనులవల్లే ఇప్పుడు పేదల ఇళ్లకు శాపంలా మారిందని అన్నారు. త్వరలోనే టిడ్కో కాలనీలలో మౌలికసదుపాయలు పనులు పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా కొన్ని టిడ్కో కాలనీలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం

: రాష్ట్ర మంత్రి టి.జి భరత్




**అచ్యుతాపురం, జులై 19, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి ( ఏపీ ఎస్సీ జెడ్)లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ , ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# హత్యాయత్నం కేసును చెదించినా పోలీసులు



**నక్కపల్లి/యస్.రాయవరం, జులై 19, మేజర్‌న్యూస్:** ఎస్.రాయవరం మండలం లోఅడ్డురోడ్డు- తిమ్మాపురం లో ఈ నెల 11 న జరిగిన హత్యాయత్నం కేసును ఎస్.రాయవరం పోలీసులు ఛేదించారు. దీనికి సంబంధించిన వివరాలను అడ్డురోడ్డు సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్ద అనకాపల్లి డి.ఎస్.పి మోహనరావు వెల్లడించారు.ఎస్.రాయవరం మండలం ,అడ్డురోడ్ తిమ్మాపురం గ్రామానికి చెందిన విలేఖరి ఒకరు ఎస్.రాయవరం కు చెందిన ఓ వివాహిత ఫ్యామిలీ లో విషయంలో వివాహిత ప్రియుడి కోసం తన భర్త కు సమాచారం ఇవ్వడమే కాకుండా ప్రియుడి కుటుంబ సభ్యులకు కూడా చెప్పడంతో ఆ మహిళ తన ప్రియుడు తో కలసి మరో ముగ్గురి యువకుల కు లక్ష రూపాయలు సుపారి ఇచ్చి మర్డర్ చేయాలని ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు.ఆ సుపారి లక్ష రూపాయల కు ఒప్పందం కుదుర్చుకున్న తుని మండలం వీరవరపు పేట ,జ్యోతి నగర్ కు చెందిన యువకులు రిక్కి నిర్వహించి ఈ నెల 11 న అడ్డురోడ్డు లో శ్రీనివాసా కళ్యాణ మండపంలో వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి ని రాడ్ తో బలంగా కొట్టడంతో ఆ వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. ఆ యువకులు సుపారి సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నేను చెప్పిన వ్యక్తి ని కాకుండా స%శీ%బంధం లేని వ్యక్తి ని కొట్టారని ఆ సుపారి సొమ్ము ఇవ్వలేదు. ఆ సుపారి సొమ్ము కావాలంటే నేను చెప్పిన విలేఖరి ని చంపేయండి మీ సొమ్ము మీకు ఇస్తాను అని చెప్పడంతో మళ్ళీ ఈ నెల 17 న రిక్కి నిర్వహిస్తున్న ఆ ముగ్గురిని అప్పటికే దర్యాప్తు లో ఉన్న ఎస్.రాయవరం పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు.దర్యాప్తు అనంతరం ఆ ముగ్గురి తో పాటు సుపారి ఇచ్చిన మహిళను ,ఆమె కు సహకారాన్ని అందించిన మరో వ్యక్తి ని అరెస్ట్ చేశామని తెలిపారు. వారిని రిమాండ్ కు తరలిస్తామని చెప్పారు.ఆయన వెంట ఎస్.రాయవరం సిఐ ఎల్.రామకృష్ణ,ఎస్ఐ వీభూషణ రావు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధం

### కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్






చీపురుపల్లి, జూలై 19, మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధానికి దశల వారీగా కృషి చేస్తామని కలెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి మూడురోడ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. అనంతరం కూడలిలో మానవహారం నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నినాదాలు చేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన సభలో హరిత రాయబారులను సన్మానించారు. ప్లాస్టిక్ ను రూపుమాపేందుకు కట్టుబడి ఉంటానని, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తానని అందరిచేతా, జెడ్పీ సీఈవో సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పారిశుధ్యాన్ని మెరుగు పరచడం, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి ప్రతీ నెలా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని చెప్పారు. ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల కార్యక్రమాన్ని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ ను దశలవారీగా నిషేధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. క్రమేపీ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, ప్రత్యామ్నాయాలను కూడా అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనలో, పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ ఎం.సుధారాణి, ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఎంపీడీఓ సురేష్, తహసీల్దార్ ధర్మరాజు, ఇతర అధికారులు, నాయకులు, సచివాలయ, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో అలసత్వం వహించే డీలర్లపై చర్యలు



పూసపాటిరేగ, జూలై 19, మేజర్ న్యూస్: డీలర్లు విదుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ ఎన్వి రమణ హెచ్చరించారు. మండల చౌక ధరల డిపో డీలర్ల సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా డీలర్లను ఉద్దేశించి తాసిల్దార్ రమణ మాట్లాడుతూ డీలర్లు సమయపాలనతోపాటు వినియోగదారులకు పారదర్శకంగా నిత్యవసర సరుకులు అందించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. డీలర్లు నిత్యవసర వస్తువులను సక్రమంగా ఇస్తున్నారా లేదా అన్నదానపై ప్రభుత్వం 56 కింద సర్వే చేపట్టడం జరుగుతుందని సానుకూలంగా వినియోగదారులు చెబితే పర్వాలేదు గాని వ్యతిరేకంగా డీలర్ల పై ఫిర్యాదులు వస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. 65 ఏళ్ల పైబడిన వారికి నిత్యవసర వస్తువులను వాళ్ళ ఇంటికే వెళ్లి ఇవ్వాల్సిన అవసరం డీలర్ల పై ఉందని ఈ సందర్భంగా తాసిల్దార్ గుర్తు చేశారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్దేశిత సమయాలలో వినియోగదారులకు సరుకులను అందించడమే కాకుండా ధరల పట్టికలను కూడా డిపోలలో అందుబాటులో ఉంచాలన్నారు. స్టాక్ రిజిస్టర్లను కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే డీలర్ల సమావేశానికి చాలా వరకు మహిళా డీలర్లు రావాల్సి ఉన్నప్పటికీ వారికి బదులు బినామీలు రావడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సమావేశంలో సిఎస్డిటి మురళి కూడా పాల్గొన్నారు.




## విద్యార్థులకు చెస్ బోర్డులు, పుస్తకాలు పంపిణీ



బొబ్బిలి,జూలై 19: మేజర్ న్యూస్: అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా ఆంధ్ర చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో లచ్చయ్యపేట అనాద ఆశ్రమం విద్యార్థుల కు చదరంగం బోర్డ్ లు పుస్తకాలు శనివారం ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా అందజేశారు.జిల్లా చదరం శ్రీ శ్రీ స్వామి దయానంద సరస్వతి సేవా ఆశ్రమం లచ్చయ్యపేట పిల్లలకు చదరంగం బోర్డ్స్10, చదరంగం బుక్స్, నోట్ బుక్స్ మరియు పెన్సు మరియు పెన్సిల్స్,మరియు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం చి"మూడడ్ల.గణేష్ నాయుడు ( ఆంధ్ర రాష్ట్ర చదరంగం అసోసియేషన్ వెబ్ అడ్మినిస్ట్రేషన్) ఈ ఒక కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు వీరికి శ్రీశ్రీశ్రీ స్వామి స్థైర్యానంద సరస్వతి గారి మంగళ శాసన ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా చదరంగం అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### డొంకినవలసలో

## గోగు పంట పరిశీలన



బాడంగి, జూలై 19, మేజర్ న్యూస్: మండలంలోని డొంకినవలస గ్రామంలో శనివారం మండలం వ్యవసాయ అధికారి జి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలోగోగు పంటపై శాస్త్రీయ పరిశీలన నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డా. జి. చిట్టిబాబు పంట పరిస్థితులను గమనించి, గోగు ఊరబెట్టే సమయంలో పొడి జల్లడం ద్వారా నారు నాణ్యత మెరుగవుతుందని సూచించారు. ఇది రైతులకు మంచి దిగుబడి సాధించడంలో తోడ్పడుతుందన్నారు.ఈ సందర్భంగా విజయనగరం జిల్లా DAATTC శాస్త్రవేత్త డా. కెల్ల లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, వరి పంట బెట్టకు గురై ఉండే అవకాశాలున్నపుడు తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున 19:19:19 ఎరువును కలిపి పిచికారీ చేయడం ద్వారా బెట్టు ప్రభావాన్ని తగ్గించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు శాస్త్రవేత్తలు వై. సంధ్యారాణి, జి. స్వాతి కుమారి, వ్యవసాయ అధికారి గొర్ల సూర్యప్రకాశ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సంరక్షణ, అధిక దిగుబడుల సాధనపై సమగ్ర అవగాహన కల్పించారు.

## వసతి గృహాల విద్యార్థులకు 150 పరుపులు పంపిణీకి సిద్ధం చేసిన రోటరీ



బొబ్బిలి, జూలై 19, మేజర్ న్యూస్: బొబ్బిలి రోటరీ క్లబ్ అంతర్జాతీయ రోటరీ సంస్థ ,బొబ్బిలి రోటరీ క్లబ్ సామాజిక సేవ విభాగంలో భాగంగా వసతి గృహాల్లోఉంటూ చదువుకుంటున్న బాల బాలికలకు పరుపులను సిద్ధం చేసినట్లు రోటరీ జిల్లా ఛైర్మన్ జె సి రాజు, క్లబ్ కార్యనిర్వాహక డైరెక్టర్ సింద్రి శ్రీనివాసన్ లు శనివారం ఓ ప్రకటనలో తెలియ చేశారు. లక్ష 70వేలు విలువైన 150 పరుపులను బొబ్బిలి లో కళాశాల బాలికల వసతి గృహ విద్యార్థులకు, రామభద్ర పురం మండలంలోని నేరేళ్ళవలస గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు త్వరలో పంపిణీ చేయనున్నట్లు అందుకు అవసరమైన సంబంధిత అధికారుల అనుమతి తీసుకోనున్నట్లు వారు తెలియ చేశారు.

## రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం



బొబ్బిలి, జూలై 19, మేజర్ న్యూస్: డొంకినవలస రైల్వే స్టేషన్ మరియు బొబ్బిలి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో సమస్యలపై రైల్వే అధికారులతో విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన), బుడా ఛైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు కలిసి శనివారం బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న రైల్వే సమస్యలపై ఈస్ట్ కోస్ట్ డివిజన్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా చర్చించిన వాటిలో డొంకినవలస స్టేషన్లో మరొక రైల్వే ఫుటోవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత ను తెలిపారు. బొబ్బిలి పట్టణంలో గల రాజమహల్ రైల్వే గేట్ వద్ద రోడ్డు విస్తీర్ణం, మల్లంపేటలో రైల్వే కాంపౌండ్ వాల్ సమస్య పై చర్చించడం జరిగింది. రైల్వే శ్రామికుల సమస్యలు, బొబ్బిలిలో గూడ్స్ వ్యాగన్ లోడింగ్, అన్లోడింగ్ పాయింట్ ఏర్పాటు చేయడం, వందే భారత్ రైలుకి బొబ్బిలిలో హాల్టు కొరకు, బొబ్బిలి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలు గురించి చర్చించారు.ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ఈ యొక్క సమస్యలను గురించి రైల్వే మరియు ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి ఒక నివేదికను తయారుచేసి, తగు చర్యలు తీసుకునేలా రైల్వే అధికారుల ద్వారా ఈస్ట్ కోస్ట్ డివిజన్ డిఆర్ ఎం కి నివేదికను అందజేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు, ఇం చార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## పెరుమాలి పీహెచ్‌సీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం



తెర్లాం, జూలై 19, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ వస్తువులు వినియోగం వల్ల వచ్చే నష్టాల పైన చేపట్టే స్వచ్ఛా ఆంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయ్యుష్ వైద్యులు డాక్టర్ ఎస్. శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రతీ ఒక్కరూ వాడకుండా బహిష్కరించాలని వాతావరణం పూర్తిగా కలుషితం కాకుండా కాపాడాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు ప్లాస్టిక్ వస్తువులు వాడకం వలన వాతావరణం పూ ర్తిగా కలుషితమై అనారోగ్యపాలవుతున్నారని మనిషి ఆవిర్థాయం రోజు రోజుకి తగ్గిపోతుందని కాబట్టి మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని విజ్ఞప్తి చేశారు .అనంతరం డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులనిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వారితో పాటు ఈ . ఓ శ్రీనివాసరావు రాధికా రాణి లక్ష్మీ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పై విస్తృతస్థాయి సమావేశం



**సారవకోట, జూలై 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం అలుదు గ్రామంవిబిఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు వరద వంశీకృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా మాజీ డిప్యూటీ సీఎం మరియు వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాసు ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి ప్రభుత్వము సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రజలకు మోసం చేసి ప్రభుత్వము ఏర్పడి ఒక సంవత్సరం కాలం గడిచినా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు ఎన్నికల ముందు ప్రతిసారి ప్రజలకి మోసం చేసి సీఎం అవుతున్నారని ప్రజలు అత్యాశకు గురవుతున్నారని చంద్రబాబు నాయుడు మాటలకు మోసపోతున్నారని తెలిపారుఈయన తనయుడు పోలాకి జడ్పిటిసి సభ్యులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలుతిరగబడే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు కరోనా వ్యాధి సమయంలో లో కూడా జగన్మోహన్ రెడ్డి హామీలు నిలుపుదల చేయలేదని తెలిపారు అప్పులు చేసి తెచ్చిన నిధులు ఏమి చేస్తున్నారో తెలియదని ప్రజలు దీనిపై గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో సలహాదారు బగ్గు రామకృష్ణ నియోజకవర్గ మహిళా అధ్యక్షులు గురువు పల్లి వెంకటలక్ష్మి మండల మహిళా అధ్యక్షులు సాధు సుజాత వైస్ ఎంపీపీ గునుపురం రామారావు మాస్టారు మండల పార్టీ ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య సర్పంచ్ గద్దిబోయిన గోవిందరావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గల్లంకి వెంకట్రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు ఎంపీటీసీ రెడ్డి పాపయ్య యువజన అధ్యక్షులు ఎడ్ల రంగారావు సర్పంచులు పొన్నాడ మోహన్రావు మజ్జి అప్పన్న అరేపల్లి రాము మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పోలాకి కేశవరావు మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు అభిమానులు అనేక మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలు పట్ల ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమాలు కొనసాగిస్తానన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం ప్రతి ఒక్కరిది కావాలి

### - ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం టౌన్, జూలై 19, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం ప్రతి ఒక్కరిదీ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పిఎస్ఎన్ఎం స్కూల్ పరిసరాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నగర్ కార్పొరేషన్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, టిడిపి నగర అధ్యక్ష బృందం, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం



**మెలియాపుట్టి, జూలై 19, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా అన్నారు. శనివారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర.... స్వర్ణాంధ్ర కార్యక్రమములో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. కాలుష్య నివారణ కొరకు ,స్వచ్ఛమైన గాలి కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్, ఈవో పి ఆర్ డి తారకేశ్వరి, మురళి, శాంతమ్మ, మహిళా పోలీస్ భారతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యలకు బానిస కావొద్దు: ఎస్సై సింహాచలం



**సంతబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలకు యువతతో పాటు, ప్రజలు బానిస కావొద్దని సంతబొమ్మాళి వై. సింహాచలం అన్నారు. శనివారం రాత్రి మండలంలో శివరాంపురం గ్రామంలో పోలీసు సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, మత్తుమందులు, డ్రగ్స్ వంటివి రవాణా జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే శక్తి యాప్ స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసి, రిజిస్టర్ కావాలని అవగాహన కలిగించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ నుంచి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ప్రయాణాలు చేసేటప్పుడు రహదారి భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మురళి, నెహ్రూ యొవ కేంద్రం వాలంటీర్ మధు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు టిడిపి నేతలు ఘన స్వాగతం



**కోటబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోంపేట పర్యటన నిమిత్తం వెళుతుండగా, శనివారం జాతీయ రహదారి కొత్తపేట జంక్షన్ వద్ద రాష్ట్ర టిడిపి కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్‌లు ఆయనకు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి సాలువతో సత్కరించారు. వీరితో పాటుగా పట్టణ అద్యక్షుడు కోరాడ గోవిందరావు, కొత్తపేట మాజీ ఎంపీటీసీ దుక్క లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# రైతులకు ఎరువులు కొరత లేకుండా చూడాలి

## - వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** రైతులకు ఎరువులు సమృద్ధిగా రైతు సేవాకేంద్రల్లో అందుబాటులో ఉండేలా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశించారు. శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులుతో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్కరైతు కూడా ఎరువులు అందలేదని ఫిర్యాదులు రాకూడదని ఆదేశించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సూస్తామని మంత్రి వర్యులకు అధికారులు వివరించారు. శివారు ప్రాంత రైతులకు సాగుగనీరు అందించాని, కాలువాల్లో పూడికతీతలు వేగవంతం చేయాలని,చెరువుల్లో నీరు నిల్వా చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని నియమించి కాలువాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. రైతులకు సాగునీటిలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుకు అవసరమైన ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అధికారులు ఆర్.అప్పారావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వినత పత్రం అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన వినతలు త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు.

# హిందూ ఆలయాలపై దౌర్జన్యం చేస్తున్న పెద గంట్యాడ ఎమ్మార్వో వారి సిబ్బంది



**గాజువాక, జూలై 19, మేజర్‌న్యూస్:** గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించే అన్న ప్రసాదం వితరణ నిర్వహించె సమయంలో ఆలయ ప్రాంతంలో పెద గంట్యాడ ఎమ్మార్వో సిబ్బంది దౌర్జన్యము చేసి భక్తులపై ఆలయ నిర్వహకులను భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆలయ ప్రతినిధులు ఆరోపించారు. ఆలయాన్ని ధ్వంసం చేయడానికి వస్తుండగా అడ్డుపడినందుకు దౌర్జన్యం చేస్తూ మహిళలని కూడా చూడకుండా వారి పై గున పాముతో గొంట్లు పెడుతూ దౌర్జన్యం చేసి నిర్వాహకులపై తోపులాట చేసే కట్టడం ధ్వంసం చేశారు . కూటమి ప్రభుత్వ నాయకులు హిందూ దేవాలయాల నిర్వహణపై జరుగుతున్న దౌర్జన్యాలను ఆపి హిందూ ధర్మాన్ని నెరవేరుస్తారని స్థానిక నాయకులను కోరుతున్నామన్నారు . కోర్టు ఇంజక్షన్ ఉందని చెప్పిన ఆలయ సిబ్బంది మాటలు ఖాతరు చేయక తమకు ఫిర్యాదులు అందాయని విచక్షణారహితంగా రెవెన్యూ సిబ్బంది ప్రవర్తించడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం కలెక్టర్ ఆఫీస్ దగ్గర స్వామీజీలు, హిందూ సంఘాలు,విశ్వహిందూ పరిషత్, హిందూ ధర్మ పరివార్లతో ధర్నా జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. గౌరీ సేవా సంఘం ప్రతినిధులు ఆడారి అప్పారావు, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పెదగంట్యాడ తహసీల్దార్





**పెద గంట్యాడ, జూలై 19, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ మండలం మరియు గ్రామం సర్వేనెంబర్.274 కొండ పోరంబోకు ప్రభుత్వ భూమిలో ఆలయ ధర్మకర్తగా చెప్పుకుంటున్న మంత్రి మంజుల మరియు దొడ్డి రమణ అనువారు దేవాలయ నిర్మాణం అభివృద్ధి కొరకు అని చెప్పుతూ దేవాలయం చుట్టుప్రక్కల ఉన్న ప్రభుత్వభూమి కబ్జా చేయుటకు ప్రయత్నించారని తహసీల్దార్ పేర్కొన్నారు. సిబ్బంది క్షేత్ర పరిశీలన చేయగా సదరు వ్యక్తులు దేవాలయమునకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూముల లో నిర్మాణాలు చేయుచున్నారని గమనించి శనివారం సదరు ఆక్రమణలను, నిర్మాణంను తొలగించుటకు ప్రయత్నించగా మంత్రి మంజుల మరియు దొడ్డి రమణ మరియు 8 మంది వ్యక్తులు కార్యాలయపు సిబ్బంది పై దౌర్జన్యం చేసే దుర్భాషలాడి సదరు ఆక్రమణ నిర్మాణం తొలగించకుండా రెవెన్యూ సిబ్బందికి విధులకు ఆటంకం కలిగించారని తహసీల్దార్ తెలిపారు. సదరు వ్యక్తులు ఆక్షేపేస్తున్నట్టుగా దేవాలయం యొక్క పాత నిర్మాణంలను హైకోర్టు ఆదేశం మేరకు ఎటువంటి తొలగింపు చర్యలు తీసుకోలేదన్నారు . కాని మంత్రి మంజుల అనే వ్యక్తి హైకోర్టు వారి ఆదేశములను దిక్కరించి దేవాలయం అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు అని చెప్పి కొత్తగా చేస్తున్న అక్రమ నిర్మాణం తొలగించుటకు శనివారం ప్రయత్నించమన్నారు. కొత్త ఆక్రమణ నిర్మాణం తొలగింపులో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన కారణంగా వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనవలసినదిగా స్టేషన్ హౌస్ ఆఫీసర్, గాజువాక పోలీసుకి నివేదిక పంపించామని పెదగంట్యాడ తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 13వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**ఆరిలోవ, జూలై 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు దారపాలెంలో అల్లూరి సీతారామరాజు వ్యాలీ బంగారు తల్లి నగర్, సింహాద్రి లేఅవుట్లలో 2 కోట్ల79 లక్షల జీవీఎంసీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, స్థానిక వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దారపాలెంలోని రోడ్లు కాలువ నిర్మాణాలు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, వార్డు టిడిపి మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ఏ ఈ సురేష్, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది , కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ప్లాస్టిక్ నిర్మూలపై అవగాహన



**ఆరిలోవ, జూలై 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో 12వ వార్డు, సెక్టార్-3 పరిధిలో గల నెహ్రూ నగర్ నందు ప్రతి నెలలో 3 వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన సదస్సు వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో స్వచ్ఛ - సర్వేక్షన్ వారోత్సవాలలో భాగంగా కూటమి నాయకులు పాల్గొని ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించి,ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు , గదిపాము రవి, రాపర్తి గణపతి, సచివాలయం శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు వైసిపి అధ్యక్షులుగా సత్యాల వెంకట్



**ఆరిలోవ, జూలై 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు వైయస్సార్సీపీ అధ్యక్షులుగా సత్యాల వెంకట్ ను వైసీపీ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో నియమితులయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇంతటి బాధ్యత అప్పగించిన తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఉన్నటువంటి సీనియర్ నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకొని వార్డు అధ్యక్షుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

( సూర్య కథనానికి స్పందన )

# ఎమ్మెల్యేకి తగులుతున్న అక్రమ నిర్మాణాల సెగ..!

### అనే శీర్షికపై టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు



సూర్య 19 Jul 2025 - Page 7

ఎమ్మెల్యేకి తగులుతున్న అక్రమ నిర్మాణాల సెగ





**గోపాలపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్8,92వార్డు,477 సచివాలయం పరిధి నరసింహనగర్,ఖజానా జ్యువెలర్స్ ప్రక్కన జరుగుతున్న అనధికారిక నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం చర్యలు తీసుకున్నారు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే ఉపేక్షించేది లేదని ప్లాన్ ప్రకారం నిర్మాణం చేసుకోవాలని బిల్డర్లకు సూచించారు నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జోన్8 ఏసీపీ రామలింగేశ్వర రావు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గోపన్న ప్లానింగ్ సెక్రటరీ,సిబ్బంది పాల్గొన్నారు.ఇది ఇలా ఉంటే నిర్మాణంపై తూతు మంత్రాపు చర్యలేనని బిల్డర్ మరలా పునర్నిర్మాణం వేసుకునే వెసులుబాటు కల్పించే విధంగా నిర్మాణంపై చర్యలు తీసుకున్నారని పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు అనాధికారికి నిర్మాణం పై చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్న మాట ఏదేమైనప్పటికీ సూర్య కథనానికి స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నందుకు అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ పీలా



**విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆర్కే బీచ్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన తల సేమియా రన్ 2కె, 3కె, 5కె కార్యక్రమానికి విశాఖ పట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆమెను కరణం మల్లేశ్వరి తో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## మేయర్‌ను అభినందించిన స్థాయి సంఘం సభ్యులు



**విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు గానూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పురస్కారాన్ని అందుకున్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావును జీవీఎంసీ స్థాయి సభ్యులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం అభినందించారు.

## ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యశస్వి




**విజయనగరం టౌన్, జూలై 19, మేజర్ న్యూస్:** నారాయణ స్కూల్ విజయనగరం బ్రాంచ్ లో ఘనంగా నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీలో రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి పాలవలస యశస్వి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె స్ఫూర్తిదాయకమైన విషయాలు పంచుకుని, వారిలో నాయకత్వ గుణాలను ప్రోత్సహించేలా మాట్లాడారు. స్కూల్ ఎలక్షన్స్ లో విజయం సాధించిన విద్యార్థులకు లీడర్‌షిప్ బ్యాడ్జ్‌లు అందజేశారు. పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజంలో మార్పుకు నాయకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోస్కూల్ ప్రిన్సిపాల్ ప్రభావతి తో పాటు ఉపాధ్యాయులు, ఆఫీస్ స్టాఫ్ మరియు జనసేన టౌన్ & మండల స్థాయి నాయకులు హాజరయ్యారు.

## 67వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కలపనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం అయిన జీవీఎంసీ 6వ జోన్ 67వ వార్డు పరిధిలోని జోగువారిపాలెం, గణేష్ నగర్, బొజ్జన్నకొండ, జిపి కాలనీ తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కార్పోరేటర్ పల్లా శ్రీనివాసరావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. గాజువాక నియోజవర్గం అభివృద్ధిలో భాగంగా 67వ వార్డు నందు జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపనలు చేశామన్నారు. 67వ వార్డు నందు తరచు మరమ్మతులకు గురవుతున్న పాత 100 ఎంఎం తాగునీటి పైపులైన్లను తొలగించి దాని స్థానంలో 110 ఎంఎం డయా గల హెచ్ డి పి ఈ పైపులైన్లను సుమారు రూ.44.20 లక్షల వ్యయంతో వేసేందుకు శంకుస్థాపన చేశామన్నారు. అలాగే సుమారు రూ. 308.42 లక్షల వ్యయంతో పలుచోట్ల వి ఆర్ సి సి కాలువలు, సిసి రోడ్లు, సిసి కాలువలు, సిసి కల్వర్టులు, సిసి మెట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, గాజువాక పరిధిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. గాజువాకలో ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, జీవీఎంసీ కార్యనిర్వహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, జీవీఎంసీ సిబ్బంది, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**గరుగుబిల్లి, జూలై 19, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కురుపాం నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి అన్నారు.రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమా వేశం శనివారం చినమేరంగిలో మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు అధ్యక్షతన జరిగింది.ఈసమావే శానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మోసపూరిత వాగ్దానాలపై ప్రజల్లో చర్చ జరుగు తుందన్నారు.ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తదుపరి విస్మరించారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరును ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు.రెడ్ బుక్ రాజ్యాంగానికి ఎవరూ బయటపడరని నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఈసందర్భంగా భరోసా ఇచ్చారు. విస్తృత స్థాయి సమావేశముకు అధ్యక్షత వహించిన కేతిరెడ్డి అచ్యుతరావుతో పాటు, గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, పెద్దూరు ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు, తదితరులు ప్రసంగించారు.ఈసమావేశంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు, ముదిలి గౌరు నాయుడు, అంబటి గౌరునాయుడు, బొబ్బిలి వెంకటదామోదరరావు, మర్రాపు శ్రీనువాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: గంటా




**విశాఖపట్నం, జూలై 19, మేజర్ న్యూస్:** భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో.. ఆనందపురం మండలం బి.పి. కల్లాలలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్రలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్ తరాలలో మార్పు వస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై తాటితూరు హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు గంటా బహుమతి ప్రదానం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై బాధ్యత తీసుకుని పర్యావరణాన్ని రక్షిస్తామని.. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని.. ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తాటితూరు కాజ్ వే పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.శ్రీనివాసరావు, డి.ఎల్.పి.ఓ. సిహెచ్. నిర్మలాదేవి, ఎం.పి.డి.ఓ. కె.వి.నరసింహారావు, డిప్యూటీ ఎం.పి.డి.ఓ. కె.రమేష్ నాయుడు, ఎమ్మార్వో బి.రామారావు తదితరులు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం తాటితూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను.. చేపడుతున్న అభివృద్ధి పనులను కరపత్రాలు అందజేసి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సరగడ అప్పారావు, వై.అనిల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కోరాడ రమణ, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**లక్కవరపుకోట, జూలై 19, మేజర్ న్యూస్:** మండలంలోని బీమాలి సచివాలయం పరిధి బీమాలి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సచివాలయ అధికారులు పంచాయతీ సర్పంచ్ కొయ్యాని కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలకు స్వచ్ఛత పరిశుభ్రత పై అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించారు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వ్యక్తిగత శుభ్రత కూడా ఎంతో అవసరమని తద్వారా అనేక రోగాలు బారిన పడకుండా మనం జీవించవచ్చని ఆరోగ్యవంతమైన జీవితమే గొప్ప సంపదతో సమానమని ర్యాలీలో పాల్గొన్న నాయకులు అధికారులు సూచించారు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని గ్రామం పరిశుభ్రంగా ఉంటే గ్రామంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని వక్తలు చెత్తాచెదారం పంచాయతీ వారు నిర్దేశించిన నిబంధన ప్రకారం సేకరించి భద్రపరచాలని పంచాయతీ కార్మికులు వచ్చినప్పుడు వారికి అందజేయాలని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ ఎం శ్రీను రాజు మాజీ సర్పంచ్ జి రాము నాయుడు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన



సీతానగరం, జూలై 19, మేజర్ న్యూస్: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఎ.ఎల్ ప్రసాద్. ఈవోపీఆర్డి వర్మ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద భోగిల పంచాయతీ పరిధిలో సచివాలయ. వెలుగు. అంగన్వాడి. విద్యాశాఖ సిబ్బంది తో పాటు గ్రామస్తులతో కలిసి స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ మేరకు ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికి పకృతిని కాపాడాలని భవిష్యత్తు,భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు, అందరూ కలిసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని ఈవోపీఆర్డి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ .. ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ముందుకు రావాలి అలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులు వాడాలని, సూచించారు. షాపుల్లో ఎవరూ కూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అని అందరికీ తెలియజేశారు. టీ షాపుల్లో వినియోగిస్తున్న పేపర్ గ్లాసుల్లో వేడి టీ పోయడం వలన అందులో ఉన్న లేయర్ కరిగి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నందున వాటిని కూడా నిషేధించాలన్నారు. అంతకుముందు మండల అభివృద్ధి కార్యాలయంలో ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉషారాణి. మండల విద్యాశాఖ అధికారి సూరిదేవుడు. వెలుగు ఏపీఎం భారతి. ఈవో సురేష్. వెల్ఫేర్ అసిస్టెంట్ సుమతి. అంగన్వాడి సిబ్బంది సుజాత .సునీత. మేరీ. వెలుగు సిసి ఆనంద్ తో పాటు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు



మక్కువ , జూన్ 19, మేజర్ న్యూస్: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనాయి. శనివారం ఉదయం జరిగిన ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మక్కువ – చినబోగిలి రోడ్డులో మక్కువ నుండి ద్విచక్ర వాహనంపై మక్కువ గ్రామానికి చెందిన కాంతా తునూజ్ కుమార్, చోడవరపు జస్వంత్ , చెముడు గ్రామానికి చెందిన యాండ్రాపు వంశి ప్రయాణిస్తున్నారు. అదే రోడ్డులో వెంకట భైరిపురం గ్రామానికి చెందిన గంట సాగర్ వెంకట భైరిపురం నుండి మక్కువ వైపు వస్తుండగా మక్కువ మండల కేంద్రానికి అతి సమీపంలో ములక్కాయ వలస వద్ద ఎదురెదురుగా వచ్చి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు పై ప్రయాణించిన నలుగురు యువకులకు బలమైన గాయాలు అయినాయి. వీరికి మక్కువ పిహెచ్సిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం లో గల జిల్లా కేంద్ర ఆస్పత్రి తరలించారు.

## ప్లాస్టిక్ నిషేదిద్దాం..గుడ్డ సంచులు వాడుదాం



సీతంపేట, జూలై 19, మేజర్ న్యూస్: సీతంపేట గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామాల్లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . అదేవిధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు పారిశుద్ధ్య అవగాహనపై మరియు ప్లాస్టిక్ నిషేధించే అవగాహన కార్యక్రమాలు నిర్వహిహంలో భాగంగా ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది . సీతంపేటలో గల షాపులు దగ్గరికి వెళ్లి గ్రామపంచాయతీలో ఇకనుండి ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదు గుడ్డ సంచులు మాత్రమే ఉపయోగించాలని వారికి అవగాహన కల్పించడం అయినది సదరు కార్యక్రమంలో గౌరవ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిన్న బాబు , ఎంపీడీవో బీబీ మిస్రో, పంచాయతీ కార్యదర్శి బి రామ కృష్ణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయు చెంద్ర రావు మరియు సిబ్బంది ఎంఈఓ అందరు సచివాలయ సిబ్బంది హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.




## అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర విజయవంతం




గరుగుబిల్లి , జూలై 19, మేజర్ న్యూస్: అందరి భాగస్వామ్యముతో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్య క్రమం విజయవంతమవు తుందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాక రరావు అన్నారు.మండల కేంద్రంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియ జేసేందుకు భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమ మును నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమ మును గ్రామపంచాయతీలో చేపడు తున్నామని పేర్కొన్నారు.ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ పరిసరా లు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలి పారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయ కుమారి,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, తది తరులు పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలి: రాములమ్మ



సీతంపేట, జూలై 19, మేజర్ న్యూస్: సీతంపేట స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ జీసీడీవో రా ములమ్మ సందర్శించి, లీప్ యాప్ ప్రతి ఒక్కరు రోజూ 9 గంట లలోపు వేయాలని, ఎన్రోల్ మెంట్ పెంచాలని, డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని జ్వరాలు వస్తే వెంటనే స్పందించి హాస్పిటల్ కు తరలించాలని ఉపాధ్యాయులు అందరికీ సూచించడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం నిషేధించి.. పర్యావరణాన్ని కాపాడాలి

### స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, జూలై 19, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై గుమ్మలక్ష్మీపురంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులు, అధికారులతో కలిసి ఆమె ప్రతిజ్ఞ చేశారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉన్న నాడే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వినియోగం నిషేధించాలని ప్రజలను కోరారు. వ్యాపారులు పాలిథిన్ కవర్లు అమ్మకం చేపట్టిన, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వైద్య సిబ్బందికి జ్యూట్ బ్యాగులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, ఎంఈఓ బి. చంద్రశేఖర్, తాసిల్దార్ శేఖరం, ఐకెపి, ఐసిడిఎస్ ఉద్యోగులు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి తోడ్పడాలి




పాలకొండ, జూలై 19, మేజర్ న్యూస్: నగర పంచాయితీ పరిధిలో స్పెషల్ ఆఫీసర్ వైకుంఠ రావు , నగర పంచాయితీ కమిషనర్ రతన్ రాజ్ ఆధ్వర్యంలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు ప్రజలు పాల్గొని ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికి పకృతిని కాపాడాలని భవిష్యత్తు,భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు, అందరూ కలిసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని కమీషనర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ .. ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ముందుకు రావాలి అలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులు వాడాలని, సూచించారు. షాపుల్లో ఎవరూ కూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అని అందరికీ తెలియజేశారు. కమిషనర్ వారు మాట్లాడుతూ టీ షాపుల్లో వినియోగిస్తున్న పేపర్ గ్లాసుల్లో వేడి టీ పోయడం వలన అందులో ఉన్న లేయర్ కరిగి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నందున వాటిని కూడా నిషేధించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పల్లా ప్రతాప్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం: ఐటీడీఏ పీవో



సీతంపేట, జూలై 19వ మేజర్ న్యూస్: ప్లాస్టిక్ మానవ మను గడకే పెను ముప్పు అని ప్లాస్టిక్ నిర్మూలనకు అం దరూ కృషి చేయాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సీతంపేట ఐటిడిఏలో స్వ ర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను పీవోతో పాటు అధికారులు శుభ్రం చేశారు. అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చినబాబు, డీడీ అన్నదొర, ఏవో వి.సునీల్, పీహెచ్ వో వెంకట గణేష్, అకౌంట్స్ ఆఫీసర్ విజయరాణి, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

www.suryaa.com

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..

బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్

9110383594

## టీటీడీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**గరుగుబిల్లి,జూలై 19, మేజర్ న్యూస్:** మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమా లతో పాటు, భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈమేరకు తిరుమల తిరుపతి దేవస్థానం , హిందూ ధర్మ ప్రచార పరిషత్తు విజయనగరం మరియు పార్వతీ పురం మన్యం జిల్లా కన్వీనర్ జె శ్యాంసుందరం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్య క్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పొడుగు గౌరీ శంక ర్రావుతో పాటు, పొడుగు రవికుమార్ శిల్ప దంపతులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకు మార్చనలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్య క్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. తిరుమల తిరుపతి దేవ స్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మరడాన తవిటి నాయుడు,గులిపల్లి చినతిరుపతి రావు, గులిపల్లి సూర్యకుమారి, తదితరులు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అదే విధంగా స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో భజన గీతాల ను ఆలపించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 19 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుకాణదారులు మరియు వ్యాపారస్తులు అందరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దుకాణదారులు పాలిథిన్ కవర్లు విక్రయించకూడదని తెలియజేసినప్పటికీ విక్రయిస్తున్నారనీ,దుకాణదారులు మరియు చిన్న చిన్న వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు కూడా తమ షాపు దగ్గర డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలని ఇదివరకే తెలియజేయడమైనదన్నారు. పాలిథిన్ కవర్లు , డిస్పోజల్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్స్ మరియు చెత్తాచెదారం డస్ట్ బిన్ లో వేసి, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అదేవిధంగా పాలిథిన్ కవర్లు విక్రయించి పారిశుద్ధ భంగం కలిగించిన వారిపై ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 127 ప్రకారం దుకాణదారులకు 500 నుండి 2000 జరిమానా విధిస్తూ తగు చర్యలు తీసుకోబడునని సదరు నోటీసు మూలంగా వ్యాపారస్తులు అందరికీ తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భాస్కరరావు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సందీప్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ ఝాన్సీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలి



**గరుగుబిల్లి, జూలై 19 ,మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచా యతీ సర్పంచ్ బొత్స అప్పడు, ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్)లు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలోని ఆయావీధులలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడంతోపాటు మానవ హారం కార్యక్రమమును నిర్వహించా రు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ బొత్స అప్పడు, ఎంపిటిసి సభ్యులు భరత్ కుమార్ లు మాట్లా డుతూ ప్లాస్టిక్ ను నిషేధించి పర్యా వరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వినియోగం నిషేధించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కువ శ్రమతో అధిక దిగుబడులు సాధించవచ్చు



**గుమ్మలక్ష్మీపురం, జులై 19 (మేజర్ న్యూస్):** రైతులు తక్కువ శ్రమతో అధిక దిగుడులను సాధించవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన జీయ్యమ్మవలస మండలంలోని అలమండ పంచాయతీ మరువాడ గ్రామంలో ఎర్ర సత్యనారాయణ క్షేత్రంలో, మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయభారతి ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు చేశారు. ఒక ఎకరా విస్తీర్ణంలో 10 కేజీల వరి విత్తనాలు మరియు నవధాన్యాలయిన మినుములు, పెసలు, ఉలవలు, గోంగూర, తోటకూర, నువ్వులు మొదలగు విత్తనాలు మిశ్రమం డ్రం సీడర్ సాయంతో వేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కూలీలు కొరత ఉన్నందున తక్కువ శ్రమతో, తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో,ఎక్కువ దిగుబడులు సాధించడానికి ఈ డ్రమ్స్ సీడర్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కొద్దిరోజుల తరువాత ఇంటికి సరిపడిన ఆకుకూరలు ఉపయోగించుకోవడం జరుగుతుందని మిగతా నవధాన్యాలు కుళ్ళిపోయి సారవంతంగా మారి ప్రధాన పంట వరికి కావలసిన అన్ని రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా లభించడంతోపాటు కలుపు నివారణ కూడా జరుగుతుందన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలను నాటడానికి సహాయపడుతుందని, విత్తనాలు సమానంగా నాటబడతాయని దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఇది వరుసలలో విత్తనాలు నాటడానికి వీలు కల్పిస్తుందని ఇలా చేయడం వలన పంట 15 రోజులు ముందు పంట కోతకు వస్తుందన్నారు. రైతులందరూ తమ యొక్క విస్తీర్ణంలో శ్రీ పద్ధతి లేదా డ్రం సీడర్ సాయంతో వరి వేసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అల్లువాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ బి. పరిశినాయుడు ఆధ్వర్యంలో దశపర్ని (పది రకాల ఆకులు, మూత్రం) కషాయం తయారు చేయించారు. పంటలకు పురుగులు తెగుళ్లు వచ్చిన తర్వాత కషాయాలు ద్రావణాలు వాడినచో అంతగా ఉపయోగం ఉండదని, ముందస్తు జాగ్రత్తగా కషాయాలు ద్రావణాలు తయారు చేసుకుని నిల్వ చేసుకుని ముందుగా పిచికారి చేయడం వల్ల ఏ విధమైన పురుగులు తెగుళ్లు ఆశించకుండా ఎక్కువ దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ బి. శ్రీరామ్, సీహెచ్.లక్ష్మణ్, వై. కృష్ణ , పోలినాయుడు రైతులు గోపాలరావు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించాలి: శంబంగి




**బాడంగి, జూలై 19, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలోని ప్రతి గ్రామంలో "బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు ప్రభుత్వ వైఫల్యాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ భోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు, జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి ఆవు సత్యనారాయణ, నాయకులు తెంటు మధుసూదనరావు, మరిపి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు చేస్తే కేసులు పెట్టడం తప్పదు: మధు



**గరుగుబిల్లి, జూలై 19, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిపై మాజీ శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి చేసిన వ్యాఖ్యలను తెలుగు దేశం పార్టీ నాయకులు ఖండించారు. ఈమేరకు మండల కేంద్రంలో శని వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్రాపు పురుషోత్తం నాయుడు,మరడాన తవిటినాయు డు,అంబటి తవిటినాయుడు (రాంబాబు),ద్వారపురెడ్డి సత్యన్నా రాయణ (సత్తిబాబు), కోట భరత్ కుమార్ (సుమన్)లు మాట్లాడారు. ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిపై మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి చేసిన వ్యాఖ్య లను ఖండిస్తూ కేసులు పెట్టే సంస్కృ తి ఈరాష్ట్రానికి తెచ్చిందే మీ వైకాపా నాయకులు కాదా అని ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఎవరి మీద అయినా కేసులు పెట్టడం తప్పదని ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చ రించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పుష్పశ్రీవాణి ఒక మహిళ పై తప్పుడు కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లు కు తీసుకెళ్లడం కొత్త సంస్కృ తిని తెచ్చారని స్థానిక శాసన సభ్యులు తోయక జగదీశ్వరి మీద ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఎందు కంటే ఎన్నికల సమయంలో ఒక గ్రామానికి రౌడీలను స్వయంగా తీసు కుని వెళ్లి ఆగ్రామంలో నాయకుడి మీద దౌర్జన్యం చేసిన చరిత్ర మీది అది మరిచిపోయి పోలీస్ స్టేషన్ లో కేసులు పెడుతున్నారని ఆరోపించ డం దెయ్యాలు వేదాలు వల్లించు నట్టుగా ఉందని తెదేపా నాయకులు ఆరోపించారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరిని విడిచి పెట్టమని అందరి చరిత్ర మా దగ్గర రాసుకుంటున్నామని, కొంతమంది అధికారులు మాదగ్గర లబ్ది పొంది డ్రామాలు ఆడుతున్నారని వాళ్ళ సంగతి చూస్తామని పుష్పశ్రీవాణి బెదిరిస్తున్నారన్నారు. ఇది నిజమే నమ్మా.. మీరు అందరి మీద పగ తీర్చుకుంటాము ప్రతీకారం తీర్చు కుంటామని బెదిరిస్తున్నారు నిజమే మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి అసలు మీరు అధికారంలోకి వస్తారా, మళ్లీ ఎన్నికలలో గెలుస్తాము, అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటూ మీకార్యకర్తలను కాపాడుకోవడానికి ఇలా డ్రామా లాడుతున్నారని ఆరోపించారు. ఈసంవత్సర కాలంలో ప్రతి మండ లం నుండి వైకాపా నాయకులు మా పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నా రు కనుక మీ పార్టీ ఖాళీ అవుతుం దనే భయంతో శాసనసభ్యురాలపై లేనిపోని ఆరోపణలు చేసి మిగిలి ఉన్న కొద్ది నాయకుల్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు అని ఈసంద ర్భంగా తెలుగుదేశం పార్టీ నాయ కులు వెల్లడించారు. ఇకనైన శాసన సభ్యురాలు జగదీశ్వరి చేస్తున్న అభివృద్ధి ,ప్రజలకు మేలు జరుగు తుందని ఈనియోజకవర్గ అభివృద్ధి చెందాలని కోరుకుంటూ తప్పుడు ఆరోపణలు మానుకుని నియోజ కవర్గ అభివృద్ధికి సహకరించాలని ఈసందర్భంగా నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు యడ్ల శ్రీనివాసరావు,పల్ల పాపి నాయుడు, పెద్దింటి పూర్ణచంద్ర రావు,ఎం నారాయణస్వామి, యామల శ్రీనివాసరావు,అంబటి రామకృష్ణ ,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తాత్కాలికంగా సమ్మె విరమించిన పారిశుధ్య కార్మికులు



**లక్కవరపుకోట, జూలై 19, మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్ కోట మండల కేంద్రం ఎంపీడీవో ఆఫీస్ వద్ద మూడు రోజులుగా సమ్మె చేస్తున్న పారిశుద్ధ కార్మికులతో శనివారం ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో ల ఆధ్వర్యంలో జరిగిన చర్చలు ఫలితంగా కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించి విధుల్లోకి చేరారు సి ఐ టి యు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకటరమణ లు కార్మికుల తరఫున చర్చల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు వచ్చే నెల 15 లోపు రెండు నెలల జీతాలు బిల్లులు పెట్టేందుకు మిగిలిన బకాయిలు 15 వ ఫైనాన్స్ నిధులు రాగానే ఇస్తామని చెప్పడంతో కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించారు మిగిలిన సమస్యలను అధికారులు దృష్టి కి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో అప్పారావు డిప్యూటీ ఎంపీ డీ ఓ కుమార్ లు తెలియజేశారు

# ప్లాస్టిక్‌తో ఆరోగ్యానికి పర్యావరణానికి పెను ముప్పు

## డిఐఓ డాక్టర్ జగన్మోహనరావు



**గరుగుబిల్లి, జూలై 19, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, ప్రత్యామ్నా య మార్గాలను అనుసరించాలని పార్వతీపురం మన్యం జిల్లా డిఐఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాం ధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు.ఈకార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పరిసరాలను శుభ్రం చేశారు. అంతరం డాక్టర్ తెర్లి జగన్మోహన రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కు బదులుగా ప్రత్యామ్నాయంగా మార్గా లు అనుసరించాలని పిలుపు నిచ్చా రు.పట్టణ,గ్రామీణ పరిసరాల శుభ్రత కు పాటుపడుతున్న కార్మికులకు ప్రతీ నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల న్నారు.స్వచాంధ్ర నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ జగన్మోహన రావు పేర్కొన్నారు.ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్యానికి,పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తుందని వీటికి ప్రత్యామ్నా యంగా క్లాత్ మెటీరియల్ తో తయారైన సంచులు,పేపర్ కవర్స్, మెటల్,స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్లాస్టిక్ క్రమేణా చిన్న మైక్రోప్లాటిక్ గా విచ్చిన్నమై నీరు,గాలి,ఆహారం ద్వారా మనలో ప్రవేశించి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ కు ప్రధాన కారణభూతం ప్లాస్టిక్ కాలుష్యమని తెలిపారు.సర్వే నివేదికల ప్రకారం గర్భస్థ శిశువు మొదలు ప్లాస్టిక్ ప్రభావానికి లోనై పుట్టుక లోపాలు,నెలలు నిండక ముందే కాన్పు అవ్వడం,ఆకస్మికంగా అబార్షన్ అవ్వడం కొన్నిసార్లు మృత శిశువు జన్మించడం జరుగుచున్నాయి. గర్భిణీలు ప్లాస్టిక్ వినియోగానికి మరింత దూరంగా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు.ప్లాస్టిక్ ప్యాకింగ్ తో ఉన్న వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం ఎక్కువ అనర్థం కలుగుతుందన్నారు. పర్యావరణాన్ని ఆందోళన కలిగించే అంశాల్లో ప్లాస్టిక్ కాలుష్యం ప్రధానమైనదన్నారు. భూమి నీటిని పీల్చుకునే శాతం తగ్గిపోవడం,ఆకస్మిక వాతావరణ మార్పులు,భూ,జల జీవరాశులు పై ప్రభావం తద్వారా పర్యావరణ అసమతుల్యతకు దారి తీస్తుందన్నారు.అనంతరం అందరిచే స్వచాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిక బాధ్యత స్వీకరించిన డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్, ఎపిడిమి యాలజిస్ట్ డా కౌశిక్,ఆయుష్ వైద్యాధికారి డా వర్మ,డెమో సన్యాసిరావు,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్స్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలి



**రామభద్రపురం, జూలై 19, మేజర్ న్యూస్:** మండలంలో ప్లాస్టిక్ నిర్మూళనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి రత్నం కోరారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొట్టక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలను వివరించారు. అలాగే పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులను దూరం చేసుకోవచ్చునని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రతపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులతో ప్లాస్టిక్ నిర్మూళనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మరడ వెంకటరమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 19 (మేజర్ న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ కె. ధీనమయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు సరైన వైద్య సేవలు సకాలంలో అందక మరణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాలల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉండాలని అన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఆయా శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. గుమ్మలక్ష్మీపురం సర్పంచి బి. గౌరీ శంకర్రావు మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమిస్తామని సాక్షాత్ గిరిజన మంత్రి సంధ్యారాణి మొదటి సంతకం చేసిన నేటి వరకు ఆరోగ్య కార్యకర్తల నియామకం చేపట్టలేదన్నారు. విద్యార్థులకు సకాలంలో వైద్యం అందక వ్యాధులతో బాధపడుతూ ఆయా ఆసుపత్రులకు వెళ్తున్నారని అన్నారు. ఒక్కొక్క సమయంలో రాత్రి వేళలో విద్యార్థులకు అనారోగ్యం వాటిలితే పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు మరణాలు చాలా వరకు జరిగాయని, ఇకనుంచి అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే ఏటి డబ్ల్యూ ఓ మండలం నుండి బదిలీ అయిన తర్వాత నేటి వరకు మండలానికి కొత్త ఏటుడబ్ల్యువో రాకపోవడంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాలు, అభివృద్ధి పనులు చూసే అధికారి లేరని వాపోయారు. గిరిజన ప్రాంతం నుండి అధికారులు వెళ్లిపోతున్నారే తప్ప ఇక్కడికి మాత్రం వచ్చేందుకు ఇష్టపడడం లేదని అన్నారు. చెముడుగూడ ఎంపీటీసీ మండంగి రమణ మాట్లాడుతూ, మండలంలో ఎక్కడ చూసినా దోమలు విజృంభిస్తున్నాయని, దీంతో జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో గిరిజనులకు దోమతెరలు పంపిణీ చేయాలని కోరారు. ముందస్తు సమాచారం ఇచ్చి గ్రామాల్లో స్ప్రేయింగ్ చేపట్టాలని అన్నారు. మూతపడిన ఎయిడెడ్ పాఠశాలలను, ఉపాధ్యాయులకు కొరత ఉన్న పాఠశాలలపై అధికారుల దృష్టి సారించి నియామక చర్యలు చేపట్టి గిరిజన విద్య అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో మలేరియా నిర్ధారణ పరీక్షలు జరిగితే, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రం రిజల్ట్ సాధారణ జ్వరంగానే రిజల్ట్ రావడం ఏమిటని ప్రశ్నించారు. మలేరియా పరీక్షలు పూర్తిస్థాయిలో చేపట్టి సరైన రిజల్ట్ ఇవ్వాలన్నారు. అలాగే రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు కోరారు. అలాగే ఈ మధ్యకాలంలో విద్యుత్ సమస్య మండలంలో ఎక్కువగా ఏర్పడుతుందని ఈ మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.త్రివిక్రమరావు, తాసిల్దార్ ఎన్.శేఖరం, వైస్ ఎంపీపీలు ఎన్.శేఖర్, లక్ష్మణరావు, జడ్పిటిసి రాధిక, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిద్దాం



**రామభద్రపురం, జూలై 19, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిద్దామని తద్వారా కాలుష్యాకోరల నుండి బయట పడదాం అంటూ ఆంగ్ల భాష బోధన ఉపాధ్యాయులు జె సి రాజు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాయుడువలస ప్రధానోపాధ్యాయులు వేణు ఆద్వర్యం లో ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ, గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో ప్లాస్టిక్ వద్దు, ప్లాస్టిక్ ని నియంత్రిద్దాం,ఆరోగ్యంగా ఉందాం అంటూ నినాదాలు చేశారు..గ్రామ కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే వ్యాధులు,నష్టాలను ప్రజలకు వివరించారు.సింగల్ యూస్ ప్లాస్టిక్ ని తక్షణమే నిర్మూలించాలని పిలుపునిచ్చారు..కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణం నాయుడు, రమణ, గ్రామ కార్యదర్శి రామ రాజు సచివాలయ సిబ్బంది, ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మానాపురం వద్ద కొత్తరైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టాలి



**రామభద్రపురం, జూలై 19, మేజర్ న్యూస్:** దత్తిరాజేరు మండలం మానాపురం వద్ద కొత్తగా రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు వినతిపత్రం అందించారు. శనివారం తెంటువలస గ్రామానికి వచ్చిన ఎంపీకి ఈ మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యంలో కలిసి ఈ సమస్యను వివరించారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో లేని విధంగా గజపతినగరం, కోమటిపల్లి స్టేషన్లు ఉండడం వల్ల రవాణా కోసం ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదలు ఉండడం, వలసలు ఎక్కువగా ఉండడంతో రవాణాకు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. మానాపురంవద్ద రైల్వే స్టేషన్ నిర్మాణం చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందన్నారు. ఇక్కడ కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం జరపడం వలన దత్తిరాజేరు, మెంటాడ, రామభద్రపురం, బాడంగి తదితర మండలాల ప్రయాణీకులకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. దీనిపై కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, రామభద్రపురం టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయికుమార్ పాల్గొన్నారు. ఎంపీ కలిశెట్టికి వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు మడక తిరుపతినాయుడు

# మౌలిక సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, జూలై 19, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మన ఊరుబిమన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల అధికారి యంత్రాంగం తో కలిసి వెల్దురు పంచాయతీలో బోరపేట, కాలపు రెడ్డి పేట, వెల్దురు, కిలికిపేట గ్రామాల్లో ఎమ్మెల్యే వీధి వీధినా తిరిగి ప్రజల నుండి సమస్యలను రాబట్టారు. ఈ సందర్భంగా ప్రజలు గత ఆరేళ్లగా పారిశుద్ధ్య పనులు జరగటం లేదని, ఫలితంగా దుర్గంధ వాతావరణం లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటూ ఎమ్మెల్యే వద్ద ప్రజలు ఏ కరువు పెట్టారు. తాగి ఎందుకు శుద్ధ జలాలు రావడం లేదని, ఎగువ నుంచి వచ్చే వర్షపు నీరు గ్రామాల్లోనే నిలిచిపోతున్నాయి అంటూ ప్రజలు ఎమ్మెల్యే వద్ద తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కిలుగు పేటలో రక్షిత మంచినీటి పథకం కెపాసిటీ చాలక పోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందంటూ జనసేన నాయకుడు గున్నారెడ్డి ఎమ్మెల్యే మాధవికి వివరించారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిలు కూడా కనెక్షన్లు ఇవ్వకపోవడం వలన శుద్ధ జలాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా గ్రామానికి ప్రధాన రహదారి మార్గం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి గున్నారెడ్డి తీసుకువెళ్లగా అందుకు ఎమ్మెల్యే మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, అధికార సిబ్బంది, మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి



**బొబ్బిలి, జూలై 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు చార్జీలు ఉపసంహరించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గంటి ప్రసాదం స్మారక భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం. గోపాలం, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, పీకేఎస్ నాయకులు టీ అప్పలనాయుడు రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి రక్షనాయుడు, మహిళా సంఘం నాయకురాలు పుణ్యవతి పాల్గొన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాలు టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయాలి అని చూస్తుంది. సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లు తో ప్రజలపై విపరీత భారాలు పడుతున్నాయని నాయకులు అన్నారు. కూటమి పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఉల్లంఘించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇంటింటా బిగించేందుకు ప్రభుత్వ సిద్ధపడిందని తెలిపారు. నాడు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఆదాని కంపెనీకి లాభం చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఆదాని రూపొందించిన స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు భారీగా పెరుగుతున్నాయని అన్నారు. దీన్ని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. చుట్టుపక్కల ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో ఈ మీటర్లు మార్చబోమని ఉన్న వాటిని కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. మన ప్రభుత్వం మాత్రం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధపడిందని అన్నారు. ప్రజలపై కోట్ల రూపాయల భారం పడేటువంటి స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు చార్జీలు లు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని జూలై 29 సదస్సు జూలై 31 ఆగస్టు 4 వరకు ప్రచారం సంతకాలు సేకరణ ఆగస్టు 5 డిఇ ఆఫీసు ముందు ధర్నా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో పారిశ్రామిక, వర్తక, వాణిజ్య ప్రజలు అందరూ పాల్గొవాలని తెలియజేసారు.

## ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల ఆరోగ్యానికి ఎంతో నష్టం




**బొబ్బిలి, జూలై 19: మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల ఆరోగ్యానికి ఎంతో నష్టం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆసుపత్రి లో స్వచ్ఛ-ఆంధ్ర స్వర్ణ-ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల వచ్చే నష్టాల గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గేదెల శశిభూషణరావు అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రతి ఒక్కరు బహిష్కరించి, వాతావరణ కాలుష్యాన్ని కలుషితం చేయకుండా కాపాడాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వస్తువుల వల్ల వాతావరణం పూర్తిగా కలుషితమై, ప్రతి ఒక్కరు అనారోగ్య బారిన పడుతూ, మనిషి ఆయుర్దాయం రోజు రోజుకి తగ్గిపోతుందని, కాబట్టి మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అవగాహన ర్యాలీ కూడా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగా హెచ్డిఎస్ మెంబర్స్ గా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు సభ్యులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై మానవహారం



**తెర్లాం, జూలై 19 , మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శనివారం తెర్లాంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం పై భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై పలు నినాదాలు చేస్తూ పలు సూచనలు అందించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాంబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వలన పరిసరాలు కలుషితమై మనుషులు అనారోగ్యం పాలవుతున్నారని అందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే పరిసరాలను కలుషితం లేకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతల గుర్తు ఎరిగి ఎదుటివారి బాగోగులపైన ఆరోగ్యం పైన దృష్టి సారించి స్వచ్ఛ మైన గాలి పీల్చే విధంగా పరిసరాలను శుభ్రపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ బోనేల రూప ఎంపీటీసీ జి ఆనంద్ పలువురు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పైన సుదీర్ఘమైన ప్రసంగాలను చేశారు .కార్యక్రమంలో వీరితోపాటు మండల స్థాయి అధికారులు పోలీసులు మండల పరిషత్ రెవెన్యూ సచివాలయం ఉద్యోగులు అంగన్వాడీలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## .పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**బాడంగి, జూలై 19, మేజర్ న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు శని వారం మండలంలోని తెంటు వలస గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మెన్ తెంటు లక్ష్మునాయుడులతో కలిసి ఇంటింటికి వెళ్లి గడిచిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, పింఛన్లు పెంపు ఇంటింటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచి ఆ కరపత్రాలను పంపిణీ చేశారు డొంకిని వలస రైల్వే స్టేషన్ ను పరిశీలించారు నూతనంగా నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ను కొద్దిగా పొడిగించి నిర్మించాలని రైల్వే ట్రాక్ దాటుకుని రైల్వే స్టేషన్ లోనికి వెళ్ళవలసి వచ్చేటప్పుడు తరచూ అదే ట్రాక్ పై వచ్చిపోయే గూడ్స్ రైల్స్ ఎక్కువ సమయం నిలిచి ఉంటుంటాయి అని అటువంటి సమయంలో గర్భిణీ బాలింతలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని మరియు డొంకిని వలస గ్రామం, డొంకిని వలస( ఆర్ఎస్) రైల్వే స్టేషన్, వీర సాగరం తదితర గ్రామాలకు వెళ్ళవలసిన ప్రజలు మరియు రైల్వే ప్రయాణికుల ప్రయాణం కోసం సుమారుగా కోటి 50 లక్షల రూపాయలతో రైల్వే అండర్ బ్రిడ్జిను నిర్మించారని ఆ నిర్మాణ లోపం కారణంగా ఆ బ్రిడ్జిలో నిరంతరం నీరు నిల్వ ఉండి పోతుందని దీనివలన ప్రజలంతా రాకపోకలకు వీలుకాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ స్థలంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కు అధిక సంఖ్యలో ప్రజలు వినతి పత్రం అందించారు దీనిపై రైల్వే అధికారులతో ముగ్గురు నాయకులు కలిసి చర్చించారు రైల్వే మంత్రి దృష్టికి దీనిని తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఎంపీ నిధులు చివర పైసా కూడా ప్రజలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ అన్నారు, మానాపురంలో రైల్వే స్టేషన్ నిర్మించాలని కోరుతూ మడక తిరుపతిరావు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కు వినతిపత్రాం అందించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, ఎల్ సత్యం ఎల్ ఈశ్వరరావు టి. చిరంజీవి రావు పాల్గొన్నారు

### పాములవలస అంగనవాడీ కేంద్రంలో

# పిల్లలకు టీకాలు



**తెర్లాం, జూలై 19, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాములవలస అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు చేపట్టారు. అంగనవాడి కార్యకర్త అమరపు సుజాత ఆధ్వర్యంలో పెరు మాలి పిహెచ్సి వైద్య సిబ్బంది జి భవాని మౌనిక పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసి అలాగే గర్భిణీలకు తనిఖీలు చేపట్టి నెలవారి తనిఖీలు చేయించుకోవాలని వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పథకాలను అందిస్తుందని వాటిని సద్విని చేసుకోవాలని సూచించారు .ముఖ్యంగా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుని కడుపులో పెరుగుతున్న బిడ్డకు బలమైన ఆహారం అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది జి భవాని సూచించారు ప్రతి నెల 3 4 శనివారాల్లో జరుగుతున్న సెషన్ సద్విని చేసుకోవాలని ఆమె కోరారు.. కార్యక్రమంలో వారితోపాటు కార్యకర్త అమరపు సుజాత ఆయా బి పార్వతి ఆశా వర్కర్ కొన్న లక్ష్మి పార్వతి ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై భారీ ర్యాలీ



**బొబ్బిలి, జూలై 19, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల పరిషత్ ఆవరణలో శనివారం బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం పై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం పై భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై పలు నినాదాలు చేస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిడిఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వలన పరిసరాలు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంపిడిఓ పి. రవికుమార్ మాట్లాడుతూ మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే పరిసరాలను కలుషితం లేకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని కలిగి ఉండేలా చూడాలని చెప్పారు. అదేవిధంగా తహసీల్దార్ ఎం శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతల గుర్తు ఎరిగి ఎదుటివారి బాగోగులపైన ఆరోగ్యం పైన దృష్టి సారించి స్వచ్ఛ మైన గాలి పీల్చే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అప్పారావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ రాజశేఖర్, టైపిస్ట్ శ్రీనివాసరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వరిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం: నరేష్



**గుమ్మలక్ష్మీపురం, జూలై 19, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్,గిరిజన మహిళా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పై మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని గుమ్మలక్ష్మీపురం మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని మాటిమాటికి మాట్లాడుతున్న పుష్ప శ్రీవాణి పదేళ్ల కాలంలో ఏం అభివృద్ధి చేశారో చూపించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రోడ్డు నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆయా గ్రామాలకు వాహన సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం జరిగింది అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నారని నరేష్ అన్నారు. రెండు రోజులు కిందట పుష్ప శ్రీవాణి ప్రెస్ మీట్ పెట్టి కురుపాం నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా ప్రతి పనికి డబ్బులు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే జగదీశ్వరిని ఉద్దేశించి అనడం ఎంతవరకు సమంజసమని పుష్ప శ్రీవాణి ని ప్రశ్నించారు. కురుపాం నియోజకవర్గానికి సంబందించి మీ సూచనలు ఇస్తే వాటిని స్వీకరించి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా మన్నారు.అలాగే గిరిజనులపై హేళన చేసి మాట్లాడటం కరక్ట్ కాదని అన్నారు.గత 5 ఏళ్లలో వైసీపీ హయాంలోనే అభివృద్ధి చేసాం అని పుష్ప శ్రీవాణి అనడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి సీనియర్ నాయకులు మండంగి భూషణ రావు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వరి పై పుష్ప శ్రీవాణి ఓ వ్యక్తి అసత్య ఆరోపణలు చేసి ఆ వ్యక్తి పేరు చెప్పకుండా అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.దమ్ముంటే అతని పేరు చెప్పాలని ప్రశ్నించారు. మీరు 5ఏళ్ల లో చేయలేని అభివృద్ధి ఒక సంవత్సరం కాలంలోనే 2 కోట్లు పై చిలుకు సి ఎం రిలీఫ్ ఫండ్స్ తెచ్చిన ఘనత జగదీశ్వరి దేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించే దిశగా జగదీశ్వరి కృషి చేస్తున్నారన్నారు. వ్యక్తిగతంగా నిరాధార ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, పుష్ప శ్రీవాణి పై భూషణ రావు మండిపడ్డారు.కురుపాం గిరిజన ఇంజనీరింగ్ కళాశాల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే మీరు తెచ్చారని గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉందని బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం అన్నారు.14 మందికి లైన్ మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి లక్షలు తీసుకున్న వారు మీ అనుచరుడు కాదా అని ప్రశ్నించారు. మహిళలు కోసం మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. గిరిజనులపై వ్యక్తిగతంగా హేళనగా మాట్లాడితే ఊరుకోనేదే లేదని అన్నారు. శత్రుచర్ల ఫ్యామిలీ పై అంత ప్రేమ ఉంటే మీ వదిన పార్వతీపురంలో సింగల్ గా ఎందుకుంటారని పుష్ప శ్రీవాణి ని ప్రశ్నించారు.అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండుకళ్ళు లాంటివని అన్నారు. కూటమి ప్రభుత్వం పై ఎమ్మెల్యే జగదీశ్వరి పై చేసిన వ్యాఖ్యలు వెనకకు తీసుకోవాలని జనసేన నియోజకవర్గం ఇంచార్జి కద్రక మల్లేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి రహదారులు వేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కురుపాం ఏకలవ్య పాఠశాల వైసిపి హయాంలోనే ప్రారంభించాం అనడం కరక్టే కానీ, శిలాఫలకం మీద పేరు ఉండాలనే ఉద్దేశ్యంతో పూర్తిస్థాయిలో పనులు చేయకుండా వెంట వెంటనే ప్రారంభించారని మల్లేష్ ఏద్దేవా అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వరిపైనా, కూటమి ప్రభుత్వం పై మాట్లాడే అర్హత వైసిపి నాయకుడు నిమ్మక గోపాల్ కి లేదన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వరి చేస్తున్న అభివృద్ధిని చూసి పుష్ప శ్రీవాణి ఓర్వలేక మాట్లాడే తీరు బాగోలేదని కురుపాం ఏ ఎం సి ఛైర్మన్ కళావతి అన్నారు. 10 సంవత్సరాలు మీరు పాలన సాగించారు కానీ ఎప్పుడు లేనటువంటి విధంగా వ్యక్తిగతంగా మాట్లాడి కించపరచడం ఎంతవరకు సమంజం అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు వెంపటాపు భారతి, పాలక క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

## 21 నుంచి గ్రామాల్లో ఇంటి ఇంటికీ వంచన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం: జోగారావు




**సీతానగరం జులై 19 మేజర్ న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం విస్తృత స్థాయి సమావేశంను నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు అధ్యక్షతన సీతానగరం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. బాబు షూరిటీ మోసం గ్యారంటీ – చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ మండల స్థాయి విస్తృత కార్యక్రమంలో వందలాది మంది పార్టీ శ్రేణులు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు క్యూ అర్ కోడ్ ను ప్రదర్శించి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేసి 21వ తేదీ నుంచి గ్రామాల్లో నిర్వహించ బోయే ఇంటి ఇంటికీ వంచన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. మండల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేయడం జరిగినది, ఈ డాక్యుమెంట్లో చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన బాండ్లు గురించి, గత జగనన్న ప్రభుత్వం నాటి పథకాలు ఎలా ఎగర కొట్టారు, అలాగే చంద్రబాబు మోసాల వల్ల గత ఏడాదికాలంగా సూపర్ సిక్స్ పథకాలు రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, ప్రజలకు కలిగిన నష్టం ఎంత అన్నది గ్రామాలలో గల ప్రజలు అందరికీ వివరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం 21నుంచి గ్రామంలో ఎంపిక చేసిన ప్రాంతంలో రచ్చ బండ మాదిరిగా కుర్చీలు వేసుకుని, వారికి వివరించేలా చేయాలి అని కేడర్ కు దిశానిర్దేశం చేస్తూ ఆ కార్యక్రమంలో జగన్ గారి 35 నిమిషాల వీడియో లేదా, ఆడియోను వారికి వినిపించాలి. ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, ఎంపీపీ బలగ రమణమ్మ, మహిళా విభాగం అధ్యక్షులు దాసరి నాగరత్నం, రాష్ట్ర పంచాయతీ విభాగం కార్యదర్శి నడిమింటి రామకృష్ణ, ఎక్స్ ఎంపీపీ శనపతి ప్రసాద్ పాత్రుడు, రైతు విభాగం అధ్యక్షుడు ఆర్వీ, సీనియర్ నాయకులు మర్రాపూ ధనుంజయ్, పోల ఈశ్వరనారాయణ, బురిడి సూర్యనారాయణ, మండల యువజన విభాగం అధ్యక్షులు దాసరి కిషోర్, వివిధ నియోజకవర్గ విభాగాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జిల్లా పార్టీ ప్రతినిదులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల హోదాలలో గల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మీ



**బొబ్బిలి, జులై 19, మేజర్ న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం లో 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు ఎంపీ లాడ్స్ నిధులు కింద చేపట్టిన పనులను వెంటనే పూర్తిచేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు.ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఇంజనీరింగ్ పనులపై ఆయా అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు ఆయా వార్డు సచివాలయ పరిధిలో మంచి నీటినీ సరఫరా చేయు సమయంలో నిర్ధారిత క్లోరినేషన్ చేసి ప్రజలకు తాగునీరు అందించాలని మరియు ఆయా వార్డు లలో సంబంధిత సెక్రెటరీ వారు వీధి దీపముల పర్యవేక్షణ చూడాలని వార్డు ఎమినిటీ సెక్రెటరీ వారికి ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇంజనీరింగ్ సిబ్బంది , సచివాలయ ఎమినిటీ సెక్రెటరీ వారు పాల్గొన్నారు

### ఉబాలు పూర్తయినా ఆర్బీకేలకు

# ఒక్క బస్తా వస్తే ఒట్టు.!



- జవాబు దారీ తనం లేని ఏ.ఓ అండ్ కో.!
- ప్రైవేటుగా ఎరువులు కొనుక్కుంటున్న రైతులు.!
- అధికారులకు కొమ్ము కాస్తున్న ప్రజా ప్రతినిధులు.!

**మెరకముడిదాం, జూలై 19, మేజర్ న్యూస్:** రైతన్నలతో వ్యవసాయాధికారులు దోబూచులాడుతున్నారు. ఎరువులు పంపిణీ వ్యవహారంలో వ్యవసాయాధికారుల తీరు చూస్తుంటే ఇల్లు కాలాక ఫైర్ ఇంజన్ కు పోన్ చేసినట్లు ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఉబాలు పూర్తయ్యాక ఎరువులు తెస్తారా అంటూ మండల వ్యవసాయ అధికారి శ్రావణి తేజ పై రైతులు మండిపడుతున్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, రైతులు గగ్గోలు పెట్టినా ఏ.ఓ లో చలనం లేకపోవడానికి కారణం రాజకీయ నాయకులు అండదండలతో పాటు ప్రైవేటు డీలర్లు తో ములాఖత్ అవ్వడమే నని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఆర్బీకేలుకు ఎరువులు ఎందుకు ఇవ్వడం లేదన్న దానిపై ఏ. ఓ దగ్గర సమాధానం లేదు. ఎంతసేపు ఇండెంట్ పెట్టాం మాట తప్ప ఎప్పుడు వస్తాయో సమాధానం చెప్పాలని రైతులు డిమాండు చేస్తున్నారు. ఏ ఓ నిర్వాకం తో ఆర్బీకేల ఉనికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.. సొసైటీల లబ్ధి కోసమో! ప్రైవేటు ఫెర్టిలైజర్ డీలర్లుకు అయాచితంగా లబ్ధి చేకూర్చడానికో ఏదైతేనేం మొత్తానికి ఎరువులు సకాలంలో మండల రైతులుకు అందక తీవ్ర ఇబ్బందులుకు గురువుతున్న మాట వాస్తవం. ఈ విషయం లో అధికారులుకు ప్రజా ప్రతినిధులు కొమ్ము కాస్తుండడం వల్లే ఏ.ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణ కూడా ఉంది. ఒక పక్క ముమ్మరంగా ఉబాలు జరుగుతూ ఉంటే ఆర్బీకేలుకు ఎరువులు రాకుండా ఏ.ఓ అండ్ స్టాఫ్ ఆఫీసు గదుల్లో సేద తీర్చుకుంటున్నారు. మరో పక్క ప్రవేటు డీలర్లకు, సొసైటీలకు ఎరువులు వచ్చేటట్లు పరోక్ష సహకారం అందించి కృత్రిమ కొరతను సృష్టించి, ప్రైవేటు డీలర్ల దందాకు ఏ.ఓ తెరలేపుతున్నారని వ్యవసాయ అధికారులపై బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెనుకటికి ఒక రాజు రోమ్ నగరం తగుల బడి పోతుంటే విలాసం కోసం పిడేలు వాయించుకుని ఆనందించే వాడని వినే ఉన్నాము. ఇప్పుడు అందుకు తగ్గట్టుగానే వ్యవసాయ అధికారులు రైతులకు ఆర్బికే లు ద్వారా ఎరువులు అందించక సభలూ, సమావేశాలు అంటూ కుంటి సాకులు చెబుతూ ఆఫీసు గదుల్లో సేద తీరుతూ ఎరువులుకు ఎగనామం పెడుతున్నారు. ఎరువులు కావాలంటే సొసైటీలో తెచ్చుకోండి. లేకుంటే ప్రైవేట్ ఫెర్టిలైజర్స్ డీలర్ల సంప్రదించండి అని వ్యవసాయ అధికారులు సెలవిస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. దీంతో వ్యవసాయ అధికారులు బావ మేమీటో ఇట్టే అర్ధమయిపోయింది. ఖరీఫ్ సీజన్ పొడవునా మండల ఏ ఓ రైతులకు ఇచ్చే సమాధానం ఇదే. వ్యవసాయ అధికారుల పుణ్యమానని రైతులు ఎక్కువ ధరకు చెల్లించి ప్రైవేటుగా కొనుక్కొన్న పరిస్థితులు మెరకముడిదాం మండలం లో దాపురించాయి. ప్రతీ ఏటా ఇదే తంతు ప్రైవేటు డీలర్లు కు లబ్ధి చేకూర్చే విధంగా, ఇక్కడ వ్యవసాయాధికారులు వ్యవహరిస్తున్నారు. ఉబాలు పూర్తయ్యాక ఆర్బీకేలుకు ఎరువులు తెచ్చి కంటి తుడుపు చర్యలు చేపడతారు. "యదా రాజా తదా ప్రజా అన్నట్లు పాలకులు ఎలా ఉంటే అధికారులు అలాగే ఉంటారనడానికి" ఇదొక ఉదాహరణ మాత్రమే. ఒక ఆరోపణ వస్తే వెంటనే అది తప్పో! ఒప్పో! ఆరోపణ ఎదుర్కొన్న వారు ఖండించి నిరూపించాలి. ప్రజా ప్రతినిధులు వారిపై చర్యలు చేపట్టాలి. అలా కాకుండా ఎవరేమీ అనుకుంటే మాకేమి నవ్విపోవుదురు అంటూ పాలకులలో మార్పు రానంత వరకూ పత్రికలు ఎంత ఘోషించినా అధికారులు తీరు ఇలానే ఉంటుందనడం లో అతిశయోక్తి లేనే లేదు.

# కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ నిర్వహించిన అధికారులు



**అనకాపల్లి ప్రతినిధి,జూలై 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి కలెక్టరేట్ లో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినంగా పాటిస్తూ ఈ రోజు కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం పరిపాలన అధికారి సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది బాధ్యతగా కాకుండా మన సంస్కృతిలో భాగంగా మారాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రోజు నుంచి అన్ని కార్యాలయాలలో, అధికారిక సమావేశాల్లో, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. దీని ప్రత్యామ్నాయంగా స్టీల్ లేదా గాజు బాటిల్స్ వినియోగించాలని కోరారు. కార్యాలయ ఫైళ్ళు, టేబుళ్లు మరియు కార్యాలయ పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతల చేపట్టిన సత్యనారాయణ



**దేవరాపల్లి, జులై 19, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన ఎస్ఐ సత్యనారాయణ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ టి. మల్లేశ్వరరావు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ప్రస్తుతం పరవాడ పోలీస్ స్టేషన్‌లో సేవలందించిన సత్యనారాయణను తాజాగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ న్యాయపరమైన వ్యవహారాల్లో నిష్పక్షపాతంగా పని చేస్తానని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి మండల ప్రజలకు సేవలు అందజేస్తానని తెలిపారు.

## 10 వ వార్డు వైసిపి అధ్యక్షులుగా పతివాడ కనకరాజు



**ఆరిలోవ, జులై 19, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పతివాడ కనకరాజు ను పదో వార్డు వైసీపీ అధ్యక్షునిగా నియమకం చేసినట్లు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ పార్టీ కి నేను చేసిన సేవలను గుర్తించి , అధ్యక్షునిగా రెండోసారి నాకు ఈ పదవిని ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, జిల్లా అధ్యక్షులు కే.కే రాజు, తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు, మాజీ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పార్టీ ఇంచార్జ్ రవి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## స్పీకర్ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### బాధితులకు వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, చింతకాయల రాజేష్ చెక్కుల పంపిణీ



**నర్సీపట్నం, జులై 19, మేజర్‌న్యూస్:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని రామారావుపేటకు చెందిన రామోజు నాగ సూర్య శ్రీ షణ్ముఖ కు రూ. 3,13,184, అయ్యన్నపాలెం కురచ రాజులమ్మకు రూ. 39392, గొలుగొండ మండలానికి చెందిన వేమగిరి చక్రం కు రూ. 75, 000, గబ్బాడకు చెందిన పెట్ల మహాలక్ష్మి కి రూ. 2,15, 022, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం చెక్ లను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి అనేక పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశ్రయంగా మారిందన్నారు. స్పీకర్ తనయుడు చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, సంవత్సర కాలంలో నియోజకవర్గం లోని 38 మందికి పైగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైల గోవిందు, రాజబాబు, మార్కెట్ రాజా, కామిరెడ్డి గోవిందు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఐ.ఐ.ఐ.టీలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం,జూలై 19, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధన తో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఇటీవలే విడుదలైన నీట్ త్రిబుల్ ఐటీ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సాలువాలు వేసి సత్కరించి అభినందించిన. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్యసాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని.కష్టం ఇష్టం,ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయవకాశాలు దక్కుతాయని విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులు గా నిలవాలని, విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలని, విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా దృఢ సంకల్పంతో వాటిని అధిగమించి ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగడం ద్వారా మంచి ప్రతిభావంతులు కావచ్చని అన్నారు, ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే మంచి లక్ష్యం చేరువ అయ్యే విధంగా కృషి చేయవచ్చని, కష్టపడి చదివితే మంచి ర్యాంకు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు.

## హోటల్ నోవాటాల్‌లో ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్ర



**విశాఖపట్నం, జులై 19, మేజర్‌న్యూస్:** నగరంలోని బీచ్ రోడ్ దరి నోవాటేల్ హోటల్ నందు ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్ర శ్రావణ మరియు రాఖీ సందర్భంగా ప్రత్యేక వస్త్ర ప్రదర్శన శనివారం ప్రారంభించారు. జూలై 19 20 తేదీలలో ఈ ప్రదర్శన ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటలు వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రవేశం ఉచితం అని, ఈ ప్రదర్శనలో షాపింగ్ చేయటం ఒక మరపురాని అనుభూతిని కలిగిస్తుందని చెప్పారు. అద్భుతమైన విశిష్ట వస్త్రాల సమ్మిళితమైన సూత్ర ప్రదర్శన ప్రసిద్ధి చెందినదన్నారు. భారతదేశం లోని ప్రముఖ ప్రీమియం బ్రాండ్ల ఎగ్జిబిషన్. సంప్రదాయతలో అత్యున్నత ఫ్యాషన్ లను మిళితం చేసిన చేనేతలు సూత్ర ప్రత్యేకం అన్నారు. దేశ వ్యాప్తంగా నున్న 50 పైగా ప్రముఖ ఎగ్జిబిటర్లు తమ ఉత్తమ శ్రేణి ఉత్పత్తులను, ఉపకరణాలు, గిఫ్ట్ ఆర్టికల్స్ అన్నింటిని ఒకేచోట ఈ ప్రదర్శనలో అందిస్తారన్నారు. పండుగలు శుభ కార్యాల కోసం వస్త్రాలు, సౌందర్య సాధనాలు మరియు అద్భుతమైన కానుకలు కోసం చూస్తుంటే అవన్నీ సూత్రా లో లభిస్తాయని అన్నారు. సూత్రా ప్రదర్శనలో ఇంపీరియల్ తారా, ఆర్ లక్ష హ్యామ్పార్, లేబుల్ ఇషానా, ఊష్వీ, రాజ్ రూపికాస్, క్రియాన్ ఫ్యాషన్స్ మొదలైన వారు పాల్గొన్నారు. సాంప్రదాయ వస్త్రాలు తోపాటు ఆధునిక శైలి వరకు అద్భుతమైన వస్త్రాలు, హేండ్ క్రాఫ్ట్స్ ఆభరణములు, లేహంగాలు, ఇండి–వెస్ట్రన్ ఫ్యాషన్లు, ఎత్నిక్ ఫుట్ వేర్, లగ్జరీ గిఫ్ట్ అయిటంలు మొదలైనవి అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

# ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘం కావాలి

## : మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు



**పలాస, జూలై 19, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘం కావాలని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పథకం క్రింద పట్టణాలు,కార్యాలయాలను శుభ్రపరిచే పథకంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించడం జరిగిందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అన్నారు.అందులో భాగంగా శనివారం ప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా చూడాలని చైర్మన్ బళ్ళ గిరిబాబు ఆదేశించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రాత్రి పగలు కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను సత్కరించాలని ఆదేశించారు.ఈ ఆదేశాలను అనుసరించి పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను చైర్మన్ గిరిబాబు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ప్రతి మూడవ శనివారం పట్టణాలతో పాటు కార్యాలయాలను కూడా పరిశుభ్రంగా ఉంచే పనిలో భాగంగా పురపాలక సంఘంలోని అన్ని సచివాలయాలను,మున్సిపల్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి పౌరులకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు యొక్క పనితనాన్ని కొనియాడారు.ఈ పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు కంప్లైంట్ వచ్చిన వెంటనే హాజరై ఆ సమస్యను పరిష్కరించే దిశగా ఉండాలని సూచించారు. మరియు ఈ పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పౌరుడు కూడా సహకరించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి సహకరించాలని కోరారు. ప్రతిరోజు ఉదయం వార్డులలో తిరుగుతూ పారిశుధ్య సమస్యలను మరియు పట్టణ అభివృద్ధికి సహకరించే వివిధ అడ్డంకులను తొలగించే పనిలో నిమగ్నమై ఉన్న కమిషనర్ నడిపేన రామారావు ని ప్రత్యేకంగా అభినందించారు. చివరగా పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను చైర్మన్ మరియు కమిషనర్ కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# గంగవరంలో తాగునీటి బోరు మరమ్మతు చేయించిన డిప్యూటీ మేయర్

**పెద గంట్యాడ, జూలై 19, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 64వ వార్డు పరిధిలోని గంగవరం గ్రామంలో త్రాగునీటి బోరు పనిచేయక గ్రామస్తులు నీటి కోసం కటకటలాడుతున్నారు. గంగవరం గ్రామానికి చెందిన పేర్ల ధనరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 64 వ వార్డు జనసేన అధ్యక్షులు, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి బోరింగ్ కి కావలసిన కొత్త పైపులు తెప్పించి బోరు బాగు చేయించారు.



# శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్మికుల 4వ రోజు సమ్మె



**శ్రీకాకుళం టౌన్, జూలై 19, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరంలో కార్పొరేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శనివారం ఉదయం 5.30 గంటల నుంచి మున్సిపల్ కార్మికులు అందరూ సమ్మె లో పాల్గొని నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఆప్కాస్ లో ఉన్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులకు జీవో 36 ప్రకారం 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని, కార్మికులందరికీ తల్లికి వందనం, ఫీజు రీయంబర్స్మెంట్, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్ అయిన, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, గత సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అరుగుల.గణేష్ ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం, ఎ.మోహన్, ఆర్.యుగంధర్, యుగంధర్, ఎ.శేఖర్ ఎ.రాజశేఖర్, ఎ.జనా, డి.చిట్టిబాబు, ఎ.లక్ష్మి, ఆర్.ఈశ్వరమ్మ, ధనలక్ష్మి, పి.మల్లమ్మ, కె.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరంపల్లి హైస్కూల్లో

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



**పలాస, జూలై 19, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. అనంతరం విద్యార్థులచే ఉపాధ్యాయులు ర్యాలీ చేసారు.చివరిగా పాఠశాల పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు టి.హేమరావు ఆధ్వర్యంలో జరగగా,పిఎంసీ చైర్మన్ బి. లక్ష్మిపతి,ఉపాధ్యాయ సిబ్బంది రమణ, ఎర్రన్న,సోమేశ్వరరావు,కొయ్యల శ్రీనివాసరావు, నిర్మల, గజేంద్ర రావు, కాళిదాసు,గౌరీ నాయుడు,అప్పలరామయ్య, ఇంద్రసేన రావు,చంద్రశేఖర్,ఉత్తరకుమారి, ఉమారావు, యామిని, శ్రీదేవి, నారాయణ, విశ్వనాథం,సుజాత,నాంచారమ్మ, చిన్నారావు,సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

## -శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జూలై 19, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో గల వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ ఐ.జె నాయుడు కాలనీ, మోనింగి వారి వీధి ప్రధాన రహదారుల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో విడతల వారీగా రహదారుల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు తెలియజేశారు. రోడ్ల నిర్మాణాలు, మురుగు కాలువల నిర్మాణాల కోసం ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని చేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతంగా జీవించడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. పరిసరాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపద రావు మురళి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి సీనియర్ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు,కూన రాము, పాతిన రమణమూర్తి, కూన ఆంజనేయులు, అన్నెపు సత్యనారాయణ, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు ఉప సర్పంచ్

## : బీసెట్టి రాము



**అచ్చుతాపురం, జులై 19, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో జరుగుతున్న దీక్ష పై దొప్పర్ల గ్రామ ఉప సర్పంచ్ బి శెట్టి రాము స్పందించారు ఆయన మాట్లాడుతూ నర్మాల కుమార్ శనివారం ఉదయం ఒక వీడియోను చేశారు తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న జనసేన టిడిపి నాయకులు ఎవరో స్పందించలేదని, మరి తిమ్మరాజుపేటలో ఉన్న వైసీపీ నాయకులు ఎందుకు స్పందించలేదు అన్నారు ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం లో గత మూడు రోజులుగా జరుగుతున్న అంగన్వాడి టీచర్ ఉద్యోగం గురించి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ఆయన సోదరుడు సుందరపు సతీష్ పై వస్తున్న తప్పుడు ఆరోపణను ఖండిస్తూ ప్రజల అందరూ బాగుండాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చేవారికి తప్ప ఇలాంటి వారిపై బురద జల్లడం బాధాకరమని ఆయన ఎమ్మెల్యే గెలిచి సంవత్సరం రోజులు గడిచిన నియోజకవర్గం లో ఎంత అభివృద్ధి చేశారో అందరికీ తెలిసిందే కదా అలాంటి వారిపై బురద జల్లితే సహించేది లేదని అవసరమైతే దీనిపై ఎంతవరకు వెళ్ళడానికి అయినా సిద్ధంగా ఉన్నామని బి శెట్టి రాము ఓ ప్రకటన ద్వారా తెలిపారు

# ప్లాస్టిక్ వినియోగం తగ్గించండి

## - ప్రత్యేక అధికారి వసంతరావు



**రావికమతం, జూలై 19, మేజర్‌న్యూస్:** పర్యావరణంతో పాటు మానవుల, ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మండల ప్రత్యేక అధికారి వసంతరావు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్, గర్ణికం కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వలన నష్టాలు అనర్థాలు ను వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి పొరల్లో కలవడానికి వందల సంవత్సరాల పడతాయని దీనివలన భూసారం కూడా తగ్గుతుందని చెప్పారు. తినే ఆహారం, తాగే పానీయాలలలోనూ ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలు మానవ శరీరంలో రక్తనాళాలు పేరుకుపోయి అనారోగ్యానికి గురిచేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.. నదులు సముద్రాలు లో ప్లాస్టిక్ వ్యర్థాలు వలన జల జీవాలు కూడా మరణిస్తున్నాయని రుజువైందన్నారు. ఈ కారణంగా ప్లాస్టిక్ కు బదులుగా జూట్, గుడ్డ తో తయారుచేసిన సంచులు ఉపయోగించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవాహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వస్తువుల ను తగ్గిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కే వెంకన్న బాబు, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి, ఎంఈఓ 2 బ్రహ్మాజీ, , హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై అవగాహన




**సబ్బవరం, జులై 19, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం బాటజంగాలపాలెం పంచాయతీలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం. లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధఅంశములోచర్చించడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ సర్పంచ్పుడాలవెంకటరమణ , పంచాయతీ సెక్రెటరీ ఆనందరావు , ఎనర్జీఎస్ అధికారులు. జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ , ఉపసర్పంచ షేక్ మదీనా వార్డు మెంబర్లు బలిరెడ్డి నూకరాజు ,నాగలాపల్లి కోటిలింగం నకిరే బోయిన ఈశ్వరరావు గొర్లి నూకరాజు. పాల్ సొసైటీ అధ్యక్షులు బి శ్రీనివాసరావు, కుప్పిలి లక్ష్మి విఆర్ పి. మరియు ఉపాధి హామీ శ్రామికులు సచివాలయం సిబ్బంది అందరూ. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, జులై 19, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం, రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం జరుగుతోంది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం పై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తులందరికి ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర పరిణామాలు వివరించబడిన ఈ కార్యక్రమంలో, ప్లాస్టిక్ నిషేధానికి పూనుకోవాల్సిన అవసరం, అలాగే కాగితపు కవర్లు, పత్తి సంచులు వంటి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాల వినియోగం పై స్పష్టమైన దృష్టి కల్పించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, వివోఏ, ఆశావర్కర్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొని గ్రామస్తులను చైతన్యపరిచారు.

# పెద నాయుడు పాలెం, బోదు వలస గ్రామాల్లో పశువులకు థైలేరియా వ్యాధి నిరోధక టీకాల



**సబ్బవరం, జులై 19, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని పెద నాయుడు పాలెం, బోదు వలస గ్రామాల్లో నిర్వహించిన థైలేరియా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డా. చిట్టినాయుడు, ఇంచార్జి సహాయ సంచాలకులు, ఏరియా పశువైద్య శాల, సబ్బవరంవారుపర్యవేక్షించారు. అనంతరం పాడిరైతులతో మాట్లాడుతూ 3 నెలలు వయసు దాటిన సంకరజాతి పశువులన్నిటికి మరియు ఆరు నెలలు చూలు దాటని పశువులన్నిటికి థైలేరియా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. మండలం లో ఇప్పటి వరకు 2350 పశు వులకు టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ కనక రాజు, గోపాల మిత్ర కిషోర్ పాల్గొన్నారు.

# సబ్బవరం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర



**సబ్బవరం, జులై 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సబ్బవరం మండలంలోని మంగళాపురం గ్రామంలో హైస్కూల్లో మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి ఆధ్వర్యంలో చెత్తను క్లీన్ చేయడం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు మరియు ,మండల విద్యాశాఖ కార్యాలయం నందు కార్యాలయ సిబ్బంది మొత్తం పరిసరాలను పరిశుభ్రపరిచి, స్వచ్ఛ్ ఆంధ్ర మరియు ప్లాస్టిక్ రహిత పరిసరాల కొరకు నినాదాలు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం నందు మండల విద్యాశాఖ అధికారి - ఎస్ లక్ష్మణరావు , ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల జీవితాలను నాశనం చేయొద్దు

## - హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలి
## - సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

**దేవరాపల్లి, జులై 19, మేజర్‌న్యూస్:** గిరిజనుల జీవితాలను నాశనం చేయొద్దని ఆదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు డిమాండ్ చేశారు .

ఆయన శనివారం సిపిఐ నాయకులతో కలిసి మారిక, సమ్మెద ,చింతలపూడి, కొత్తూరు, బలిపురం, తామరబ్బ, పల్లపుకొండాబు, కొండకొండాబు గ్రామాలలో పర్యటన చేశారు. అనంతరం రాము నాయుడు విలేకరులతో మాట్లాడారు. రైవాడ జలాశయం ఏరియాలో అదాని హైడ్రోపవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు కింద ఉన్న వేలాది ఎకరాల వ్యవసాయ భూములను బీడు భూములుగా మార్చే పరిస్థితి నెలకొందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. భవిష్యత్ తో రైవాడ ఆయకట్టు, రైతులు, గిరిజనులు పరిస్థితి అగమ్యగోచరంగా మారబో తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. గురుబాబు, మండల కార్యదర్శి వేమల కన్నబాబు, స్థానిక సర్పంచ్ దోమ్మంగి, దమ్మంగి, నరసింహమూర్తి, బోడెమ్మ ,జగన్నాథం నాయుడు ,వీరన్న దొర తదితరులు పాల్గొన్నారు.



# కేజీబివి స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోండి

**- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వైస్ యంపిపి డిమాండ్**

**- తనికీ చేసి చర్యలు కోసం ఉన్నతా ధికారుల రిపోర్ట్ పంపించండి**



**కొత్తూరు, జులై 19, మేజర్‌న్యూస్:** మండలం లోని వసప కేజీబివి స్కూల్ స్పెషల్ ఆఫీసర్ పల్లా రాధిక అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు విద్యాశాఖ అధికారులను నిలదీసి ప్రశ్నించారు. యంపిపి సవర సావిత్రి అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో యం ఇ ఓ 1చందక గోవిందరావు నిలదీసి ప్రశ్నించారు. ఆమె పై చర్యలు తీసుకొనే అధికారం తమకు లేదని చెప్పడం తో ఆకస్మిక తనికీ చేసి రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపించాలని తులసీ వర ప్రసాదరావు అన్నారు. రెండు మూడు సార్లు స్కూల్ కు చెందిన సరుకులు అమ్మివేసినట్లు తన దృష్టికి వచ్చిందని, పిల్లలకు సక్రమంగా భోజనం పెట్టడం లేదని ప్రశ్నించే వారిని స్పెషల్ ఆఫీసర్ వేదిస్తున్నారని వైస్ యంపిపి ప్రసాదరావు అన్నారు. తక్షణమే పాఠశాల తనికీ చేసి చర్యలు కోసం జిల్లా కలెక్టర్ కు పంపించాలని అన్నారు. ఐకేపి వెలుగు పనితీరు పై తీవ్ర స్థాయిలో సభ్యులు ధ్వజమెత్తారు. గత ఏడాది నవంబర్ నెలలో బదిలీ పై వచ్చి 10 నెలలు గడుస్తున్న ఇంతవరకు చార్జి ఎందుకు తీసుకోలేదని ఐకేపి ఎపియం లలిత ను వైస్ యంపిపి తులసీ వర ప్రసాదరావు తో సహా పలువురు సభ్యులు ఆమెను ప్రశ్నించారు. చార్జి తీసుకోకుండా ఎలా పనిచేస్తున్నారని రికార్డులు లేనప్పుడు ఏం పని చేస్తున్నారని సభ్యులు దుయ్యబట్టారు. ఈమె పై చర్యలు కోసం జిల్లాకలెక్టర్ కు లెటర్ పెట్టాలని సమావేశంలో యంపిడిఓ కు ఆదేశించారు. మహిళా సంఘాలు సక్రమంగా పనిచేడం లేదని సభ్యులు నిలదీసి ప్రశ్నించారు. వ్యవసాయ పద్దుల పై మాట్లాడుతున్న ఎ ఓ స్వర్ణలత పై సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు ప్రైవేట్ వ్యాపారులు ఎరువులకు బస్తాకు యాభై అరవై రూపాయలు అధికంగా అమ్ముతున్నారని ప్రశ్నించారు. వరినాట్లు వేసే సమయం వచ్చిన ఎరువులు కొరత తీవ్రంగా ఉందని, కేవైసీ శత శాతం చేయక పోవడం వల్ల ఎరువులు పూర్తి స్థాయిలో మండలానికి కేటాయించలేదని సభ్యులు తోసహా వైస్ యంపిపి అన్నారు. వ్యవసాయ భూమి సక్రమం గా చూపించ నందున ఎరువులు రాలేదని అన్నారు. డి ఎ పి బస్తా ప్రభుత్వ ధర 1350 రూపాయలు ఉండగా ప్రైవేట్ వ్యాపారులు 1500 లకు అమ్ముతున్నారని అన్నారు. ఎరువులు కొరత పై సమావేశం ఏకగ్రీవ తీర్మానం ఆమో దించి జిల్లా కలెక్టర్ కు పంపించాలని సభ ఏకగ్రీవంగా ఏమోధించింది. నిత్యావసర వస్తువులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు తహసీల్దార్ బాలకృష్ణ ను కోరారు. ప్రస్తుతం ఒక రేషన్ డిపోలో నాలుగైదు గ్రామాలు ఉన్నాయని వాటిని విడదీసి సరకులు అందుబాటులోనికి వచ్చేలా విడదీసి డిపోలు ఏర్పాటు చేయాలనీ యంపిటిసి లు తహసీల్దార్ ను కోరారు. వీటిపి తక్షణమే చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. వంశధార నిర్వాసిత కాలనీల్లో ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురఔతున్నాయని వాటిని రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మెట్టూరు బిట్ 3సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రిలో చిన్న పిల్లలు డాక్టర్ విధులకు అందుబాటులో ఉండడం లేదని వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఐసిడియస్ ప్రాజక్ట్ అధికారిణి గైర్హాజర్ పై వైస్ యంపిపి మండిపడ్డారు. ఆమె సమావేశానికి హాజరు కాకపోతే సమాధానం ఎవరు చెబుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బమ్మిడి అంగన్వాడీ కేంద్రం పై వచ్చిన దర్యాప్తు పై వైస్ యంపిపి ఆమె తరుపున వచ్చిన సూపర్ వైజర్లను ప్రశ్నించారు. ఇంచార్జి పీఓ బాధ్యతలు జూన్ రెండున చేపడితే అంగన్వాడీ కార్యకర్తకు ఇచ్చిన నోటీస్ లో 28 తేది సంతకం తో ఎలా ఇచ్చారని వైస్ యం పిపి ప్రశ్నించారు. సమావేశం లో యంపిడిఓ నీరజ, వైస్ యంపిపి మెండ సుమతి, కార్యాలయం సూపరెండెంట్ బి వి యస్ ప్రసాద్, డెప్యూటీ యంపిడిఓ వసంతకుమారి వివిధ శాఖల అధికార్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ శంకర్..



**నరసన్నపేట, జూలై 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో చేపల మార్కెట్ వద్ద సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణానికి 1,50,000 కేటాయించడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. మార్కెట్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతకు ప్రాధాన్పినిస్తున్నామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత అందరపైనా ఉందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు బోయిన్ సతీష్, గనగల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు, స్థానికులు పాల్గొన్నారు.

## ఈ మురుగుకు దారి చూపండి!!.



**నరసన్నపేట, జూలై 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని మారుతినగర్ 2 టీచర్స్ కాలనీ ,కోర్ బిల్డింగ్ వీధి లో సిమెంట్ రోడ్డుపై ఇళ్ల ముందుగా మురికి నీరు గత వారం రోజుల నుండి ధారాళంగా ప్రవహిస్తున్నా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని, పలుమార్లు ఫిర్యాదు చేసినా మురుగునీరు వెళ్లేందుకు మార్గం చూపించడం లేదని తెలియజేశారు. మా వీధికి ఇరువైపులా ఉన్న వీధులలో అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ వేసి మురుగు పోయే సౌకర్యాన్ని కల్పించిన గ్రామపంచాయతీ అధికారులు మా వీది పై మాత్రం ఎందుకో నిర్లక్ష్య భావనతో వదిలి వేశారని వాపోతున్నారు. మేజర్ పంచాయతీలో ఉన్న అందరు ప్రజలు వలె పంచాయతీ అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మించి జీవిస్తున్నాం, పన్నులు చెల్లించాం, చెల్లిస్తున్నాం. 100 మీటర్లు పొడవైన ఈ వీధి డ్రైనేజ్ నిర్మాణానికి గ్రామపంచాయతీ కనీస ప్రయత్నం చేయడం లేదని వీధి వాసులు అన్నారు. పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ చిన్న సమస్యకు పరిష్కారం చూపాలని మరో మారు విజ్ఞప్తి చేశారు. దోమలు దుర్గంధంతో భరించలేకపోతున్నాం, దయచేసి చర్యలు చేపట్టండి అంటూ ప్రాధేయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం..

## తలగాన మార్కండేయులు కుటుంబానికి సంతాపం తెలిపిన దువ్వాడ శ్రీధర్



**పలాస, జూలై 19,మేజర్‌న్యూస్:** పలాస మండలం పెదంచల గ్రామానికి చెందిన తలగాన మార్కండేయులు కుమార్తె తలగాన లేపాక్షి అగ్రికల్చర్ బీఎస్ఈ నైరా లో చదువుతోంది. విద్యార్ధిని ఇటీవల అకాస్మాత్తుగా శివైక్యం అవ్వడం చాలా దురదృష్టకరం. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే శనివారం పెదంచల లో గల వారి కుటుంబ సభ్యులను పలాస పిఏసిఎస్ పూర్వ అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది,శివాజీ నగర్ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) పరామర్శించారు. లేపాక్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేస్తూ.. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈరోజు మందస మండలం మకరజోల గ్రామం లో...మజ్జి పున్నయ్య గారి అమ్మగారు మజ్జి లక్ష్మీదేవి గారు శివైక్యం అయినారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం... పరామర్శ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,మాజీ జెడ్పీటీసీ వరిశ. హరిప్రసాద్,గొర్లె వేణు, మరడ. భాస్కరరెడ్డి,డబ్బీరు నాగభూషణ రావు,కూన. హేమాచలం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద తామరపల్లి ఉపాధ్యాయుడికి బెస్ట్ క్రియేటివ్ ఆర్ట్ అవార్డు





**నందిగాం, జూలై 19, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం పెద్ద తామరాపల్లి ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మార్పు నారాయణమూర్తికి రాజమండ్రి కి చెందిన క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలలో బెస్ట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు వరించింది. ఈ మేరకు నారాయణమూర్తికి క్రియేటివ్ ఆ ర్ట్స్ అధినేత అంజి ఆకొండి నుంచి సమాచారం అందింది. ఈ పోటీ మన దేశ ప్రభుత్వం ఇటీవల పాకిస్తాన్ టెర్రరిస్టుపై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో వీరోచితంగా పోరాడిన సైనికులకు గౌరవ వందనం అందించే అంశం గా నిర్వహించబడింది. ఈ అవార్డు వచ్చే నెలలో ప్రధానం జెయ్యనున్నట్లు క్రియేటివ్ ఆ ర్ట్స్ అధినేత అంజి ఆకొండి తెలియజేశారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ ఆన్లైన్ పోటీలో సుమారు 300 మంది ఆర్టిస్టులు పాల్గొనగా నారాయణ మూర్తి కి ఈ అవార్డు దక్కడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## పేరుకుపోయిన చెత్తను విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి తరలింపు



**రావికమతం, జులై 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్తను శనివారం కాపులప్పాడ జిందాల్ ధర్మల్ విద్యుత్ కేంద్రానికి తరలించారు. మండలంలో గుర్తించిన పది పంచాయతీలలో చెత్తను సమీప విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు తరలించాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రావికమతం డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను రెండు లారీలతో తరలించారు. ఇంకను మిగిలిన చెత్తను కూడా అతి త్వరలో తరలిస్తామని మండల ప్రత్యేక అధికారి వసంతరావు, ఎండిఓ కే వెంకన్న బాబు, డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ లు తెలిపారు. ఇదిలా ఉండగా చెత్తను తరలించదానికి అయ్యే ఖర్చు పంచాయతీలు సమకూర్చ వలసి ఉన్నందున మైనర్ పంచాయతీలోని చెత్తను విద్యుత్ కేంద్రాలకు తరలించడానికి ఆర్థికంగా ఇబ్బంది ఎదురవుతుంది.

## ఎట్టకేలకు మేడివాడకు తీరినలో ఓల్టేజీ సమస్య

**రావికమతం, జులై 19, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడలో నెలకొన్న లోఓల్టేజి సమస్య ను ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించారు. గ్రామంలో 4,5,6 వార్డులకు గత కొంతకాలంగా లో ఓల్టేజి సరఫరా అవుతుందని ఈ కారణంగా ఉదయం వేళలో విద్యుత్ నీటి పంపులు పనిచేయలేదని, రాత్రి వేళలో దీపాలు వెలగలేదని ఈ ప్రాంత వాసుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. వీటికి స్పందించిన మాడుగుల సబ్ డివిజన్ ఏడి, రావికమతం ఏ ఇ శ్రీనివాస్ తదితరలు గ్రామంలో పర్యటించారు. లో ఓల్టేజి నివారణకు అదనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమర్చాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు శనివారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అమర్చారు. విద్యుత్ వెతల నుంచి గట్టెక్కించిన అధికారులకు మేడివాడ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# సర్వే వేగవంతం కావాలి

**: తహసిల్దార్ పి సత్యనారాయణ**



**మునగపాక, జూలై 19, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి లో జరుగుతున్న సర్వే వేగవంతం కావాలని తహసిల్దార్ పి సత్యనారాయణ శనివారం సాయంత్రం వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు, పాటపల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం పారిశ్రామిక అవసరాల కోసం భూ సేకరణ చేపడుతుందని, దీనికోసం ఎక్కడ రాజీ పడకుండా వీఆర్వో సర్వేయర్లు, ప్రభుత్వ భూమి,, జురాయితీ భూమి, డి పట్టా భూములు వివరాలు సేకరించాలని తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు, అలాగే పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులు, విద్యార్థుల ధృపత్రాలు, త్వరగా పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డీటీ మురళీధర్, వీఆర్వోలు సురేష్, వెంకటరమణ, రమేష్, జయ కృష్ణ, అశోక్, పవన్, అప్పారావు, బిందు, రాము, నాగేంద్ర,సర్వేయర్లు వెంకటేష్, సాయి, ఇసాక్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీ



**దేవరాపల్లి, జులై 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లి సచివాలయం పరిధిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారిణి మంజుల వాణి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతి దుకాణం తిరిగి ప్లాస్టిక్ వినియోగం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడినట్లయితే వారికి నోటీసులు ఇవ్వాలని స్థానిక ఈవో అనంత ఉమాదేవిని ఆదేశించారు. దేవరాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్లాత్ మిత్రలను మండల స్థాయి అధికారులు గౌరవించి సత్కరించారు. తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, మండల పరిషత్ పరిపాలన అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ తేజ, ఎన్ఆర్ఈజీఎస్ దేవి, వెలుగు ఏపిఎం ప్రభాకర్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, అంగన్వాడి సూపర్వైజర్స్, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పశువులకు థైయిలేరియా టీకాలు తప్పనిసరి



**దేవరాపల్లి, జులై 19, మేజర్‌న్యూస్:** సంకరజాతి పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని తెనుగుపూడి గ్రామంలో శుక్రవారం జరిగిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గోమార్లు కుట్టడం వల్ల పశువులకు థెయలేరియా వ్యాధి ప్రబలి తీవ్రమైన జ్వరము, పశువులు బలహీనపడి పాల దిగుబడి తగ్గడం, లింఫ్ గ్రంధులు వాచిపోవడం, రక్తహీనత ఉంటుందన్నారు.ఈ వ్యాధి లక్షణాలను ఆయన రైతులకు వివరించారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో కె. కోటపాడు సహాయ సంచాలకులు డాక్టర్ ఈ. దినేష్ కుమార్ ,దేవరాపల్లి పశు వైద్యాధికారిణి జి. గాయత్రీ దేవి, సిబ్బంది సురేష్, టి. ఎర్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో చెత్తను తొలగించిన పోలీసులు

**అక్కయ్యపాలెం, జులై 19, మేజర్‌న్యూస్:** విశాఖ సిటీ లో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉన్న చెత్తను పోలీసులు తొలగించారు. స్వర్ణంధ్ర, స్వచ్చాంధ్ర, కార్యక్రమం లో భాగంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు 4వ పట్టణ సీఐ ఎ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థలను పనికి రాని మొక్కలు ను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సీఐ ఎ సత్యనారాయణ మాట్లాడుతు ప్లాస్టిక్ రహిత ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు ప్రతిఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ కొద్దీ సమయాన్ని వెచ్చించి తమ పరిసర ప్రాంతం లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో 4వ పట్టణ ఎస్ ఐ వెంకట రావు, ఎస్ ఐ గణపతి, వరలక్ష్మి, కనక రాజు, వరహాలు, సుమన్, ప్రెసిడెంటిల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బి. కింతాడ రైతులకు విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జులై 19, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ కు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువులు, యూరియాను మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ బూరె బాబురావు చేతుల మీదుగా రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిలకింతాడ గ్రామ సచివాలయం వ్యవసాయ సహాయ అధికారి దోర , తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, గ్రామ పాల సంఘం అధ్యక్షులు దాసరి శ్రీను ,గ్రామ పెద్దలు అన్నం వెంకటరావు, కోన సత్యం, తాటికొండ గణేష్, కొప్పాక పెదబాబు, బొబ్బిలి రాము , కొప్పాక సతీష్ ,సచివాలయం సిబ్బంది, రైతు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**రావికమతం, జులై 19, మేజర్‌న్యూస్:** కొత్తకోట నుంచి గాలి వారి వ్యవసాయ పాకల వరకు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శనివారం భూమి పూజ చేశారు. కాలువ గట్టు పేరుతో పిలిచే ఈ రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గంపవానిపాలెం కొత్తపట్నం చీమలపాడు పంచాయతీల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ రోడ్డు అభివృద్ధికి నాబార్డ్ నుంచి 70 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు ఈ నిధులతో చేపట్టబోయే పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మాజీ ఎంపిటిసి బంటు శ్రీను, చోడవరం నియోజవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కోట నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థికి ఆర్థిక సహాయం

**- ఆదర్శంగా 1994-1995 విద్యార్థులు**



**మునగపాక, జులై 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో 94 95 విద్యార్థులలో తోటి విద్యార్థి తిమ్మరాజుపేట గ్రామం సొంటియాన నాగేశ్వరరావు ఈనెల ఏడో తేదీన బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందారు, ఇతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు, దీనితో తోటివిద్యార్థులు అంతా కలిసి 50 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి, బియ్యం బస్తా సరుకులు శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, వీరిలో హైదరాబాద్ ఎల్లపు సత్యనారాయణ,5000/విరాళం, సత్యనారాయణ ద్వారా 10000, అందజేశారు, ఈ కార్యక్రమంలో దొడ్డి రమణ, కమాండర్ పట్టాభి, కర్రి భాస్కర్ రావు, ఎల్లపు నాగేష్, కొయిలాడ శివాజీ, గుప్త, జై ప్రకాష్, డాక్టర్ రవి, శరగడం ఆది విష్ణు, ఎల్లపు త్రినాధ, కాండ్రేగులు జానకిరామ్, ఆడారి పోలి కిరణ్, టీవీ రామలక్ష్మి, దేవి, సోమేశ్వరి, ఆడారి పద్మ, దొడ్డి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలంలో మామిడి సుడిగాలి పర్యటన






**కొత్తూరు, జులై 19, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో శనివారం వంశధార తూర్పున గల గ్రామాల్లో తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ విస్తృతం గా పర్యటించారు. మాకవరం , దిమిలి, రాయల, కురిగాం, నాయుడు గూడ , తదితర గ్రామాల్లో పర్యటించి పలువురు వైసీపీ నేతలని కలిసి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసు కొన్నారు. రాయల గ్రామంలో మాజీ సర్పంచ్ సొంట్యాన జనార్ధన రావు ను కలిశారు. అదేవిధంగా దిమిలి గ్రామంలో సీపాన అశోక్ ఇంటికి వెళ్లి ఆయన్ని కలిసి మాట్లాడారు. నాయుడు గూడ వెళ్లి గిరిజనులు కలసి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని వెంటనే అధికారులతో సంప్రదించి పరిష్కారం చేయాలని కోరారు. మామిడి శ్రీకాంత్ పర్యటన వైసీపీ వర్గాల్లో కొంత ఆసక్తి కలిగించింది. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తో దూరంగా ఉంటున్న నాయకులు కార్యకర్తలతో శ్రీకాంత్ కలిసి వారితో సంప్రదిస్తున్నారు.ఇప్పటికే కొద్ది రోజుల నుండి మండలంలో పలువుర్ని కలసి స్థానిక పరిస్థితులపై ఆయన దృష్టి సారిస్తున్నారు.ఆయన వెంట బూర్లె శ్రీనివాసరావు, పిన్నింటి రామారావు నాయుడు, కోపరేటివ్ సొసైటీ మాజీ డైరక్టర్ రాజులు నాయుడు తదితరులు ఉన్నారు.

## వైసిపి కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ఆమదాలవలస జూలై 19, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో మండల పార్టీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం సభ్యులందరికీ సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆమదాలవలస నుంచి పార్టీ నాయకులు ఎన్ని రామచంద్రరావు, పొన్నాడ రాము, కూటికుప్పల సన్యాసిరావు, చల్లా సింహాచలం, మానుకొండ వెంకటరమణమూర్తి తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంతో సుపరిపాలన



**ఆమదాలవలస, జూలై 19, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతో తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో 15వ వార్డు పాతినవారివీధి, మోనింగి వారివీధిలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరిచేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి పింఛన్ పెంపుదల, ఉచిత మూడు గ్యాస్ సిలిండర్, పట్టణ ప్రాంతాల్లో చెత్త పన్ను రద్దు చేయడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం అందించడంతోపాటు మరి కొద్దిరోజుల్లో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మ మాధవి, బోయిన సునీత, కూన ఆంజనేయులు, ఎన్ని శ్రీదేవి, నాగళ్ళ మురళీధర్, పాతిన రమణమూర్తి, కూన రాము, కూన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఫోర్ జాబితాలో అర్హులను గుర్తించండి



**సంతబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** పేదవారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ పథకం లబ్ధిదారులు జాబితాలో నిజమైన వారిని సత్వరమే గుర్తించండని టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి అన్నారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో సచివాలయం -1 వద్ద శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆర్డీఓ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం 1, 2 లో గతం లో చేపట్టిన సర్వేలో గుర్తించిన పి ఫోర్ జాబితాను ఆర్డీఓ స్వయంగా పరిశీలించారు. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము లో భాగంగా ప్లాస్టిక్ వాడకం నిషేధం పై నిర్వహించిన ర్యాలీ లో ఆర్డీఓ పాల్గొని పతిజ్ఞ చేయించారు. అలాగే సంతబొమ్మాళి లో సుప్రీమ్ ఎల్ టి సి( సంపద తయారీ కేంద్రం) ను సందర్శించి అక్కడ సిబ్బంది కి వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలను ఆర్డిఓ దుస్సాలులతో సన్మానం చేశారు.

## ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి



**మెలియాపుట్టి, జులై 19, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండి బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని పాతపట్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పారసెల్లి రామరాజు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద పద్మాపురం ప్రధానోపాధ్యాయులు పడాల రామారావు అధ్యక్షతన, పాతపట్నం నకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన కొత్తపల్లి శ్యామసుందర్రావు కు అభినందన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా యెన్ని లక్ష్మీనారాయణ, మాలతి జయరాం, లింగాల సంజీవరావు మాస్టారు పాల్గొని మాట్లాడుతూఇష్టపడి ఉన్నత చదువులు చదివి గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ గౌరవ మాజీ అధ్యక్షులు పతివాడ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం నిర్వహించడం జరిగింది అని తెలిపారు.దఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రలో రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయం శ్రమదానం



**ఎచ్చెర్ల, జూలై 19, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం)లో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద నేడు శ్రమదానం నిర్వహించారు. శివానీ క్యాంపస్ పరిసరాల్లో పి.యూ.సీ వాలంటీర్లు కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే నినాదాలు చేశారు. అనంతరం వాలంటీర్లతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, ఏఓ డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ శివ రామకృష్ణ, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, క్యాంపస్%-%2 ఇన్చార్జి బి.సాగర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బి.శ్రీధర్, ఆర్.పద్మావతి, గాయత్రీతో పాటు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్ తరాలకు ముప్పు




**కోటబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వినియోగం వల్ల భవిష్యత్ తరాలకు ముప్పు చేకూరుతుందని అందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులకు బదులు కాటన్ బ్యాగులు వాడాలని డిప్యూటీ ఎంపీడీవో జే. ఆనందరావు అన్నారు. ఆయన శనివారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో ప్లాస్టిక్ నిషేదం పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజానికి ఎలా చేయాలని అలాగే ప్లాస్టిక్ నిషేదానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం - ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం

## - మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం



**కశింకోట, జూలై 19, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ కశింకోటలో మండల ప్రజా పరిషత్ సమావేశం మండల కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంపీపీ కలగ లక్ష్మి,గున్నయ్యనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉగ్గినపాలెం సర్పంచ్ కలగ గున్నయ నాయుడు మాట్లాడుతూ తాళ్లపాలెం,ఉగ్గినపాలెం సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వాసిత రైతులు 400మంది ఉన్నారు. వాళ్ల భూమిని రైతు సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి బాగోలేదనీ అన్నారు. వాటికి వైభవం తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పశువైద్యాధికారి చైతన్య మణి మాట్లాడుతూ మండలంలోని 25 గ్రూపుల. గోకులం షెడ్లు పూర్తి అయ్యాయి అన్నారు. మరో 50 షెడ్ల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. పలువు సర్పంచులు వారివారి గ్రామాల్లో ఉన్న నీటి సమస్యపై,విద్యుత్ అంతరాయాలపై సంబంధిత శాఖల అధికారులను ప్రశ్నించారు. వాటి పరిస్థితి నీ బట్టి సత్వర చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. బెల్ట్ షాపులు గ్రామాల్లో ఎక్కడికెక్కడ విరవిగా పెరిగిపోయాయని తాళ్లపాలెం ఎంపీటీసీ లగిసెట్టి భవానీ గణేష్ తెలపడంతో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గణేష్ సమాధానం ఇస్తూ వాటిని పూర్తిగా అరికట్టామని ఏమైనా ఉంటే ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మార్వో తిరుమలరావు మాట్లాడుతూ గ్రామం లోని భూ సంబంధిత సమస్యలు తమ దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సమావేశ అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ నిషేధం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు దంతులూరు శ్రీధర్ రాజు, వైస్ ఎంపీపీలు పెంటపాడు జ్యోతి నమ్మి మీనా,ఎంపీడీవో వి.వి రవికుమార్,డిప్యూటీ ఎంపీడీవో తోట రావు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ పైప్ లైన్‌తో త్రాగునీరు



**మునగపాక, జులై 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ తో త్రాగునీటికి పనులు ప్రారంభించామని సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడప్రసాద్, పాలకవర్గం ఆదేశాలతో పాత పంచాయతీ నుంచి ఆడారి పోలయ్య ఇంటి వరకు ఈ పైప్ లైన్ పనులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అప్పారావు తెలిపారు.

## పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




**అచ్చుతాపురం, జూలై 19, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలో గల జడ్పీ అతిథి గృహాన్ని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఆసుపత్రిలో అన్ని వార్డులు తిరిగి పలు రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది సమస్యలను విన్నారు. జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాని స్మార్ట్ మీటర్లు ఇల్లులకు పెట్టొద్దు సిపిఎం



**అచ్చుతాపురం, జూలై 19, మేజర్‌న్యూస్:** ఆదాని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు కు పెట్టొద్దని భోగపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటా స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలు కరెంట్ చార్జీలు పెంపు వంటి వాటిపై ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం మండల కమిటీ సభ్యులు కే. సోమనాయుడు పి పద్మ బి స్రవంతి కే రాముతల్లి సిహెచ్ రమణమ్మ జి సన్యాసిరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## సీనియర్ టిడిపి నాయకులు అబ్బారావు సంతాప సభలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నాతవరం మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు స్వర్గీయ లాలం అచ్చిరాజు (అబ్బారావు) సంతాప సభ నాతవరం మండలంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పాల్గొన్నారు. సంతాప సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు , అచ్చిరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమం అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సంతాప సభలో స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ "స్వర్గీయ అచ్చిరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటినుండి పార్టీలో క్రియాశీలంగా పాల్గొంటూ, పార్టీ బలపరచడానికి అహర్నిశలు శ్రమించారు. ఆయన మృదుస్వభావం, పట్టుదల, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయి. మండలానికి చెందిన సమస్యల పరిష్కారంలో అబ్బారావు గారి పాత్ర చిరస్మరణీయంగా ఉంటుంది. ఆయన లేని లోటు తీరనిది" అని పేర్కొన్నారు. "వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ జడ్పీటీసీ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మండల అధ్యక్షులు శ్రీరంగస్వామి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బైకుల దొంగను అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు

### కసిమిరోడ్డు హాస్టల్ వెనుక దాచిన ఆరు బైకులను స్వాధీనం



**నర్సీపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాతో పాటు తూర్పుగోదావరి జిల్లాలో బైక్ దొంగతనాలు చేస్తున్న యువకుడిని అరెస్టు చేసి బైకులు స్వాధీనం చేసుకున్నామని నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు తెలిపారు. గత మే నెల బలిఘట్టంలో సుర్ల లోవ రాజు అనే యువకుడు బైక్ చోరీ ఫిర్యాదు మేరకు చేపట్టిన దర్యాప్తులో నిందితుడు షేక్ బషీర్ భాష పట్టుపడ్డాడని వెల్లడించారు. ముద్దాయి బైక్ దొంగతనాలు చేయటమే వృత్తిగా పెట్టుకున్నాడు అన్నారు. నర్సిపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు ప్రారంభించగా, శనివారం ఉదయం వాహనాల తనిఖీ డ్యూటిని కృష్ణాపురం రోడ్డులో చేయుచుండగా ముద్దాయి షేక్ బషీర్ భాష, %వా/శీ% లేటు పీర్ సాహెబ్ గోవిందా, 23 సం.లు, ముస్లిం, కూలీ, R/o సీతంపేట, హంసవరం గ్రామం, తుని మండలం, కాకినాడ జిల్లా పై కేసులో చోరికి గురైన మోటార్ సైకిల్ తో పట్టుబడి, తను పిఠాపురం టౌన్, సామర్లకోట, తుని రూరల్, యలమంచిలి టౌన్, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలలో చోరీ చేసిన 05 మోటార్ సైకిల్ లను కసిమిరోడ్డులో హాస్టల్ వెనుక వైపు దాచినాడు. రిమాండ్ కు పంపడమైనది. గతంలో ఇతని పై గాజువాక పోలీస్ స్టేషన్ లో 02 చోరీ కేసులు, పిఠాపురం పోలీస్ స్టేషన్ లో 01 చోరీ కేసు ఉన్నదని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే
## "సుపరిపాలనలో తొలి అడుగు"



**సారవకోట, జూలై 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం ఉదయం 6-00 గంటల నుండి కొత్తద్దవనస పంచాయతీ గడ్డిపేట, వడ్డీనవలస,బుడితి, అలుదు, కుమ్మరిగుంట తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ 6 ఇంచార్జి & మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు.ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించారు.గడ్డిపేట ఇంటింటికి కొళాయి సమస్య చెప్పారని ఆ సమస్యని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి దృష్టికీ తీసుకొని వెళ్లి పరిష్కరించుటకు తనవంతు ప్రయత్నం కృషి చేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ చల్ల ఆనందరావు,బలగ భాస్కర్, ఇప్పిలి అశోక్ కుమార్, బోర ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీలలో జనసేననేతలు పర్యటన



**శ్రీకాకుళం, జూలై 19, మేజర్‌న్యూస్:** టిడ్కో కాలనీలను( ఇళ్లను )వినియోగదారులైన ప్రజలకు అందించాలన్న మంచి సంకల్పంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నుండి పర్యటనకు శ్రీకారం చుట్టిన జనసేనపార్టీ జాతీయ అధికారప్రతినిధి, %ూూ×ణజూ% రాష్ట్ర చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో %ూూ=% పేటలో %ూూ×ణజూ% ఇల్లు పరిశీలించారు, ఈ నెల 15 న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో మొదలైన టిడ్కో ఇళ్ల పర్యాటన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, పెందుర్తి నియోజకవర్గ ఎం. ఎల్. ఏ పంచికర్ల రమేష్ బాబు నేతృత్వంలో జరుగుతున్న టిడ్కో కాలనీ పర్యాటనలో,హాజరైన జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, రాజాం నియోజకవర్గ నాయకులు శ్యామలరావు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఒక వ్యవస్థాపకులు కావాలి

### డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, పి కిరణ్ కుమార్




**కోటబొమ్మాళి, జూలై 19, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఒక వ్యవస్థాపకులు కావాలి అని, దీనికి అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వంతో పాటు బ్యాంకులు అందిస్తాయని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ , పి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో సర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, సారవకోట మండలాల బ్యాంకు మేనేజర్లు మరియు డిఆర్డిఏ ఏపీఎంలు సీసీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు తీసుకున్నటువంటి రుణాలతో తప్పనిసరిగా యూనిట్లు ఏర్పాటు చేయాలని, దాని ద్వారా వారి కుటుంబం యొక్క ఆదాయం పెరుగుతూ, జీవన ప్రమాణ స్థాయి పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం, పి శ్రీనివాస రావు, బ్యాంకు లింకేజీ డిపిఎం, నాగలక్ష్మి, స్త్రీ నిధి ఎజిఎం ,సత్యనారాయణ, ఏపిడి ఐటిడిఏ, సన్యాసిరావు, ఏపీఎంలో సూర్యనారాయణ, మనోరత్నం, శ్రీనివాసరావు, ఉమారాణి, ఐదు మండలాల సీసీలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 104
## ఆరోగ్య సేవలపై ఆకస్మిక తనిఖీ

**అరకులోయ, జూలై 19, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 104 ఆరోగ్య సేవలపై104 హెల్త్ సర్వీసెస్ రీజనల్ మేనేజర్ సూర్య కుమార్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు మండలాల్లో ఉన్న104 వాహనాలన్నింటినీ ఆయన క్షుణంగా తనిఖీ చేశారు.అదేవిధంగా ఆ వాహనాల నిర్వహణకు



సంబంధించిన రికార్డులను పరిశీలించిన ఆయన104 వాహనాల సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా 104 ఆరోగ్య సేవల రీజనల్ మేనేజర్ సూర్య కుమార్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రామస్థాయిలో రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పెట్టుకొని పని చేస్తున్నట్లు ఆయన చెప్పారు.ఏ ఒక్క రోగి వైద్య సేవలకు దూరంగా ఉండకూడదన్నదే తమ అభిమతమన్నారు.గత మే నెల 16వ తేదీ నుంచి జిల్లాలో భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆరోగ్య సేవలు అందిస్తుందని ఆయన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యాధిగ్రస్తులకు అందజేస్తున్న ఆరోగ్య సేవలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవసరమైన సలహాలు,సూచనలు ఇస్తున్నట్టు సూర్యకుమార్ చెప్పారు.అనంతరం104 ఆరోగ్య సేవల రీజనల్ మేనేజర్ అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విశ్వేశ్వర నాయుడు, మరొక వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రతాప్ లతో ప్రత్యేకంగా సమావేశమై భవ్య హెల్త్ సర్వీస్104 ఆరోగ్య సేవల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో104 జిల్లా మేనేజర్ నరేష్,విజయనగరం జిల్లా మేనేజర్ విలియమ్స్, అరకు డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సమర్ధి,రవి కుమార్,పాడేరు, రంపచోడవరం ప్రతినిధులు రామ్ సూరి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఫోర్ సర్వేను విజయవంతం చేయండి



**మెళియాపుట్టి, జూలై 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ (P-4) కార్యక్రమంలో భాగంగా సర్వేను వేగవంతం చేయాలని జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా అన్నారు. శనివారం మండలం బాణాపురం గ్రామములో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకుగాను ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగినట్లు సీఈఓ తెలిపారు. అధికారులకు ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, ఈవో పి ఆర్ డి. తారకేశ్వరి, ఉపాధి ఏపీవో రవి, ఎంపీటీసీ ప్రతినిధి కదంబల పైడిరాజు, మాజీ సర్పంచ్ బాబూరావు , ఘనేష్ ,పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాలంపల్లిలో సుపరి పాలన తొలి అడుగు

### - కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్



**వి మాడుగుల, జూలై 19, మేజర్‌న్యూస్:** జాలంపల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దేరు ఆర్ఎంసి వన్ చైర్మన్ మాజీ సర్పంచ్ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమన్న దొర ప్రధాన కార్యదర్శి పల్లా చిన్న ఉపాధ్యక్షులు బచ్చల కన్నయ్య దొర జన్మభూమి కమిటీ మెంబర్ యువ నాయకులు నమ్మి బాలరాజు పల్లా కుమార్ చిన్నబ్బాయి చంటి గోవిందు గుమ్మడి శ్రీనివాసరావు అశోక్ రామి వరహాలు నాగరాజు పి లక్ష్మి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ మాట్లాడుతూ డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి తల్లికి వందనం మీ ఖాతా లొ డబ్బులు పడ్డాయా దీపం పథకంలో అందరికీ సబ్సిడీ డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు త్వరలోనే మహిళలందరు కు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం రైతు సంక్షేమం కు అన్నదాత సుఖీభవ రైతులందరికీ అందుతాయని అన్నారు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని ఆయన అన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు

**- సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి రామానాయుడు.**



**నర్సీపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని బలిఘట్టం లో పలు సీసీ రోడ్లను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్యబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు హాజరయ్యారు. అనంతరం స్పీకర్ తనయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా బలిఘట్టం వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వీధుల్లో పర్యటిస్తూ మహిళలు, చిన్నారులతో ఆప్యాయంగా మమేకమయ్యారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. గుమ్మడికాయలతో హారతులు ఇస్తూ, పూలతో ఘనంగా మహిళలు స్వాగతం పలికారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనకు పురోగమనం ఇచ్చిన పార్టీ అని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి మానవత్వం లేని నాయకుడు అని మండిపడ్డారు. ప్రజావేదిక కూల్చడం నుంచి, పోలవరం నిర్లక్ష్యం, అమరావతి విధ్వంసం వరకు జగన్ పాలన విధ్వంసాత్మకమైందని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో తనపై ఒక్క కేసు లేకపోయినా, జగన్ పాలనలో తనపై 25 అక్రమ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని బోడిగుండు చేస్తాడని, అలాంటి భూతాన్ని సీసాలో పెట్టి మూతపెట్టాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. మాజీ సీఎంకు తలకాయ అన్నా, మామిడికాయ అన్నా ఒక్కటే. తొక్కించుకుంటూ పోతారు," అని జగన్ పై వ్యంగ్య విమర్శలు చేశారు. దళిత కార్యకర్తలను కూడా పట్టించుకోని మనోవృత్తి ఆయనదని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తల్లికి వందనం", "అన్నదాత సుఖీభవ" పథకాలపై ప్రజల్లో విశ్వాసం ఉందని అన్నారు. 16,500 టీచర్ పోస్టులు భర్తీ చేసిన చంద్రబాబు పాలనతో ఇప్పుడే మార్పు కనిపిస్తోందని వివరించారు. ఆగస్టు 15 నుండి మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం కానున్నట్టు తెలిపారు. ఇప్పటికే దీపం పథకం కింద సంవత్సరంలో మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. పోలవరం పనులలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం 1200 కోట్లతో ఎడమకాలువ పనులు ప్రారంభించిందని తెలిపారు. 2025 చివరి నాటికి పోలవరం పనులను పూర్తి చేస్తామని చెప్పారు. రావణపల్లి రిజర్వాయర్ పనులను త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కట్టుబడి ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీల నేతృత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, నలుగురు మండలాల టీడీపీ అధ్యక్షులు, పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలను కలిసిన చిటిమిరెడ్డి సూర్యనారాయణ

**దేవరాపల్లి, జూలై 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మాజీ దేవరాపల్లి మండల టిడిపి అధ్యక్షులు, రావికమతం మండల పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బండారు శ్రీరామ మూర్తి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. చోడవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా నిమ్మల రామానాయుడు ని కలిసి ఇటు దేవరాపల్లి, అటు రావికమతం సమస్యలను వివరించారు. దీనిపై మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించినట్లు చిటిమిరెడ్డి సూర్యనారాయణ స్థానిక విలేకరులకు తెలిపారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛందర స్వర్ణంధ్ర




**డుంబ్రిగుడ, జూలై 19, మేజర్‌న్యూస్:** స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి రాంబాబు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు చెత్త చెదరాన్ని కూడా శుభ్రం చేశారు. అనంతరం ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీంతో వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో శౌరి, హెల్త్ అసిస్టెంట్లు. సంజీవ్ కుమార్, లవరాజ్, రవీంద్ర, ప్రభాకర్, దామోదరం, స్వామి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**డుంబ్రిగుడ, జూలై 19, మేజర్‌న్యూస్:** సి ఎస్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గసభ పంచాయతీ మొర్రిగుడ గ్రామంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలోని 100మంది గిరిజనులకు,వృద్దులు, వితంతువులకు దుప్పట్లను సిపిఎం సర్పంచ్ పాంగి సునీత, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ అందజేశారు.సిఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ ఎస్తేరు శ్రీను ఆర్థిక సహాయంతో పంపిణిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పేద ప్రజలకు సహాయం చేయడమే నిజమైన మానవత్వమని చెప్పారు. మన పొరుగు వారు ఆపదలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు చేయుతనందించాలనీ కోరారు. చెడు వ్యసనాల బారిన పడకుండా ఆరోగ్యం పాడుచేసు కోవద్దనీ కోరారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆర్థికంగా ముందుకు సాగాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు షీమోను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ ప్రారంభం

**మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**



**గాజువాక, జూలై 19, మేజర్‌న్యూస్:** జీ వి.ఎం.సి 72 వార్డు పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నామని వార్డు కార్పొరేటర్ ఏ. జె.స్టాలిన్ అన్నారు . చిన గంట్యాడ న్యూ ఎస్సీ కాలనీ లో శనివారం జీవి ఎం సి నిధులతో ఏర్పాటు చేసిన బోర్ వెల్ ను స్టాలిన్ ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన కు పెద్ద పీట వేశామని అన్నారు . రోడ్లు , డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్ , పార్క్ ల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి ని అందించాలనే ఉద్దేశంతో బోర్ వెల్ ను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టి.డి.పి అధ్యక్ష , కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ రావు , సి.హెచ్. కన్నా రావు , సీపీఐ కార్యదర్శి జి. ఆనంద్ , అప్పా రీ విష్ణు మూర్తి, వార్డు ప్రతినిధులు కొల్లి దేముడు , ఈశ్వర్ రావు , మండే సత్యనారాయణ , రాజు , తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## బాధగా ఉన్నా, ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

**- సర్పంచ్ లలిత**

**- వైకాపా నాయకుడు సింహాచలం**




**చింతపల్లి, జూలై 19, మేజర్‌న్యూస్:** సచివాలయ సిబ్బంది బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లడం బాధా కరమైనప్పటికీ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం, కూటమి పార్టీల కు చెందిన నాయకులు అన్నారు. చింతపల్లి మండలం లోని చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలోని సచివాలయం - 1, 2 లలో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా బదిలీలపై ఇతర మండలాలకు వెళు తున్న 1, 2 సచివాలయాలకు సంబంధించిన ఉద్యోగులకు సచివాలయం - 1 లో శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విది నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలే ఉద్యోగులకు ఉన్నతమైవ గుర్తింపు నిస్తా యన్నారు. ఉద్యోగులు గా భాధ్యతలు చేపట్టిన నాటి నుండి వివిధ రూపాలలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించటంలో సచివాలయ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే క్రమం లో ప్రజలకు అందించిన సేవలే, ఉద్యోగు లకు ప్రత్యేక మైన గుర్తింపు ఇస్తాయ ని, ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమన్నారు. ఎన్ని రోజులు విధులు నిర్వర్తించామన్న దానికన్నా నిర్వర్తించిన విధులలో ప్రజలకు సంతృప్తి కరంగా సేవలు అందించా మా? లేదా? అన్నదే ముఖ్య మన్నా రు. మంచిగా సేవలు అందిస్తున్న ఉద్యోగులు బదిలీ కావడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వ సాధారణమన్నారు. ఉద్యోగులుగా ఏ ప్రాంతానికి వెళ్ళినప్పటికీ ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి విజయశాంతి మాట్లా డుతూ పంచాయతీ పరిధి లోని ఉద్యోగులు, అందరి సహ కారంతో పంచాయతీకి, పేరు వచ్చేలా సేవలు అందించటమే కాకుండా సచివాల యంలో ప్రజలకు అవసరమైన పౌర సేవలు అందించటంలో శక్తివంచన లేకుండా కృషి చేసిన సిబ్బంది అంద రూ ఒకేసారి బదిలీ కావడం బాధ కలిగిస్తుందన్నారు. అందరూ తన వారే అనుకుని ఏరి కోరి ఈ పంచా యతీకి కార్యదర్శిగా రావడం జరిగిం దని,తాను వచ్చిన అనతి కాలంలోనే పాతవారంతా బదిలీ కావడం తో సొంతిల్లు ఖాళీ అయిపోయిందన్న బాధ కలుగు తుందని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. బదిలీ అయిన ఉద్యోగులు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు గా ఈ పంచాయతీలో ప్రజ లందరి సహకారంతో పని చేయడం వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని సచివాలయ ఉద్యో గులంతా భావోద్వేగానికి గుర య్యారు. ఈ సందర్భంగా సచి వాలయం - 1, 2 పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఉద్యోగులకు సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, వైకాపా నాయకులు సింహాచలం, పంచాయతీ కార్య దర్శి(డిడిఓ) వెంకటరమణ ఆధ్వర్యంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పంచాయతీ వార్డ్ సభ్యులు, బదిలీపై వెళ్తున్న సచివాలయం ఉద్యోగులను పుష్పగుచ్చాలు అందించి దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి, వైకాపా మండల మాజీ అధ్యక్షుడు మోరి రవి, మత్స లింగం, తెదేపా సీనియర్ నాయకుడు దేపూరి వెంగళ య్య, గొల్లోరి మంగు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరుడ వీరబాబు, గంగన్న దొర, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధు, నాగేశ్వరరావు, పెసా కమిటీ అధ్యక్షుడు రాజారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకట రమణ,1,2 సచివాలయాల ఉద్యోగు లు, సిబ్బంది, అధిక సంఖ్యలో వైకాపా, కూటమి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఏడాది పాలన పూర్తయిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ



**పలాస, జూలై 19, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో ప్రజల ఓట్లు దండుకొని ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా..ఘోర వైఫల్యం చెందిన కూటమి పాలనను ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తపై ఉందని,బూటకపు హామీలతో రాష్ట్ర ప్రజలను మాయ చేసి,అమలు చేయలేని సూపర్ సిక్స్ పథకాలు అంటూ గద్దె నెక్కిన చంద్రబాబు ఆ పథకాలు ఎక్కడ ఉన్నాయి అని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఆసన్నమైందని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.వైసిపి పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి అధ్యక్షతన శనివారం సాయంత్రం స్థానిక కీర్తన ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ మెనం గ్యారంటీ అనే అంశంపై వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.50 ఏళ్లకే పించను,15 ఏళ్ల నిండిన ఆడబిడ్డకు 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి వంటి బూటకపు హామీలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు.ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూడా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలు చంద్రబాబు చెబుతున్నారని,చంద్రబాబు మోసాలకు ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు.హామిలపై ప్రశ్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ముఖ్యమంత్రి స్దాయి వ్యక్తి బెదిరింపులకు పాల్పడడం దేశచరిత్రలోనే ఎక్కడా లేదన్నారు.ప్రజలు నోరెత్తితే అక్రమ కేసులు కడుతున్నారన్నారు.ప్రజలను చైతన్య పరిచేందుకు మున్సిపాలిటీ పరిధిలో ప్రతీ వార్డులో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.ఇటీవల సర్వేలో 98 మంది ఎమ్మెల్యే లకు టిక్కట్టు దక్కే పరిస్థితి లేదని అందులో మొదటి స్థానంలో పలాస ఎమ్మెల్యే ఉన్నారన్నారు.చెరువులు,స్మశానాలు,గుట్టలు తవ్వేస్తున్నారన్నారు.మట్టి,ఇసుక తరలించే వాహనాలకు కూడా స్టిక్కర్లు విక్రయించి బహిరంగ దోపిడికి పాలతున్నారన్నారు.సారా మీద పది రూపాయలు టాక్స్ విధించిన వారు తన కోసం మాట్లాడే అర్హత లేదన్నారు.కేంద్రీయ విద్యాలయం మంజూరు కాకుండానే మాటలతో కోటలు దాటాయన్నారు.కెటిరోడ్ విస్తరణ,డిగ్రీ కళాశాల, ఇంటింటికీ శుద్ధి జలాలు తెచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన అన్నారు.ఈ సమావేశంలో హనుమంతు వెంకటరావు దొర,మీసాల సురేష్ బాబు,బోర బుజ్జి,పోతనపల్లి.హరి,పి.వి.సతీష్, దుర్గా శంకర్ పండా,బోర చంద్రకళ,గుజ్జు జోగారావు, పైల చిట్టి,ఉంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోవాలి

**లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి.**



**చింతపల్లి, జూలై 19, మేజర్‌న్యూస్:** గిరి గ్రామాలకు కల్పిస్తున్న సిమెంటు రహ దారులను సద్వినియోగం చేసుకోవాలని లమ్మసింగి పంచాయతీ సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. పంచాయతీ పరిధిలోని వాడగెడ్డ గ్రామం లో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మన్య ప్రాంతంలోని గిరి గ్రామాలలో ప్రభుత్వాలు కల్పిస్తున్న సిమెంటు రహదారి నిర్మాణాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు వి. రాజు కుమార్, వి జయ, పిసా కమిటీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ రఘునాథ్, మాజీ ఎంపీటీసీ గిరిబాబు, వైకాపా నాయకు లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్



**పాతపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుంది నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ వద్ద నుండి స్థానిక ఆల్ ఆంధ్ర రోడ్డు కూడలి వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలను శు భ్రంగా చేసుకోవడం అందరూ బాధ్యతని, అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర సచ్చాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని కోరారు."స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్" నినాదంతో జరుగుతున్న ఈ ఉద్యమం మన పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**పద్మనాభం, జులై 19, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని అన్ని శాఖల అధికారులు, నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉద్దేశాన్ని ర్యాలీల ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని తీసుకొని వచ్చారు. ప్రతి ఒక్కరూ కూడా వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రతను పాటించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకూడదని అన్నారు. మనతోపాటు మన పరిసరాలు కూడా ఎంత స్వచ్ఛంగా ఉంటే మనం అంత పరిపూర్ణ ఆరోగ్యంతో ఉంటామని తెలియజేశారు .తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడగలిగినట్లయితే మనం మరింత ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలియజేశారు. అనంతరం అందరూ కలిసి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ ర్యాలీ లతో అవగాహన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయకుమార్, పద్మనాభం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కె దామోదర్ రావు, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేసింది

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**





**పాతపట్నం, జూలై 19, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం, పాతపట్నం మండలం, కాగువాడ గ్రామంలో "బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. కూటమి మేనిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించి, అవి నెరవేరడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించేవారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. జగన్ రైతులకు అండగా నిలిస్తే, చంద్రబాబు పాలనలో రైతులు మోసపోయారని స్పష్టం చేశారు.

## పంచాయతీని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**: కిటుముల సర్పంచ్ రమణమ్మ**



**చింతపల్లి, జూలై 19, మేజర్‌న్యూస్:** పంచాయతీని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దడమే తమ ముందు న్న లక్ష్యమని కిటుముల పంచాయితీ సర్పంచ్ రమణమ్మ అన్నారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, పంచాయతీ కార్యదర్శి జగదీశ్ లతో కలిసి శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిటుముల పంచాయితీని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దటమే తమ ముందున్న లక్ష్యం అన్నా రు. గ్రామాల చుట్టుప్రక్కల, పరిసర ప్రాంతాలలో పరి శుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత లేని కారణంగా మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబల ప్రమాదం ఉందని, అటువంటి వ్యాదులనుండి ప్రాణ రక్షణ పొందేందుకు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ వార్డు సభ్యులు, వైకాపా సీనియర్ నాయకులు వనుము పోతురాజు, భాస్కర్ రావు, కూటమి పార్టీల నాయకులు, పలడ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు క్లాప్ మిత్రాలు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.